సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి
గ్రేటర్ హైదరాబాద్
మంగళవారం 5 మార్చి 2024 : పేజీలు 9

## వాటర్ వర్క్స్ అధికారులతో ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి సమీక్ష



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ :ఎల్.బి.నగర్ నియోజకవర్గ పరిధిలోని నూతన వాటర్ వర్క్స్ పనులు యూ.జీ.డి.పైప్ లైన్స్ పనుల మీద సోమవారం ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి అధ్యక్షతన ఆయన కార్యాలయంలో వాటర్ వర్క్స్ అధికారులచే సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ గతంలో దాదాపు 80 కిలోమీటర్ల మేర నూతన వాటర్ పైప్ లైన్స్ మంజూరు చేయడం జరిగింది.అట్టి పనులు పూర్తి కావడం జరిగింది అని తెలిపారు.దానికి తోడుగా మరో 18 కిలోమీటర్ల మేర నూతన పైప్ లైన్స్ మంజూరు చేస్తే శివారు ప్రాంతాల్లో ఉన్న వారికి ఎంతో మేలు జరుగుతుంది అని వాటర్ వర్క్స్ ఏం.డి.ని కోరిన నేపథ్యంలో వారు సానుకూలంగా స్పందించి 18 కిలోమీటర్ల మేర నూతన వాటర్ లైన్స్ మంజూరు చేయడం జరిగింది.అట్టి పనులు త్వరగా ప్రారంభించడానికి సన్నాహాలు చేయాలని అధికారులను ఆదేశించారు.అలాగే వచ్చే ఎండాకాలం దృష్టిలో పెట్టుకుని నీటి ఎద్దడి లేకుండా చూసుకోవాలి అని తెలిపారు.అలాగే నూతన యూ.జీ.డి.లైన్స్ కోసం 20 కోట్ల రూపాయలు మంజూరు చేయాలని కోరడం జరిగింది. సానుకూలంగా స్పందించి ఎస్టిమేషన్ వేయించి తప్పకుండా మంజూరు చేస్తామని తెలిపారు. మిగతా 2లో

## బస్తీ దవాఖానలతో పేదల చెంతకు

# మెరుగైన వైద్యం

**ముషీరాబాద్‌లో ప్రాథమిక పాఠశాల ,అర్బన్ ఆసుపత్రి ప్రాంభించిన మంత్రి పొన్నం, ఎమ్మెల్యే గోపాల్,మేయర్ గద్వాల్ విజయలక్ష్మి**





హైదరాబాద్ మేజర్ న్యూస్ ( సిటీ ప్రతినిధి): పేదల ఆరోగ్య రక్షణకు నగరంలో ఇప్పటివరకు 288 దవాఖానాలను ఏర్పాటు చేసినట్లు గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి అన్నారు. సోమవారం ముషీరాబాద్ లో 3 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో నిర్మించిన పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నూతన భవన నిర్మాణం, రూ .57. లక్షల వ్యయంతో చేపట్టిన ప్రాథమిక పాఠశాల కాంపౌండ్ వాల్, టాయిలెట్స్, డ్రింకింగ్ వాటర్ మరమ్మత్తులను మిగతా 2లో

## గోపనపల్లి ఎడ్లవానికుంట అన్యాక్రాంతం కాకుండా చర్యలు చేపట్టాలి

**లేక్స్ అధికారులను ఆదేశించిన జిహెచ్ఎంసి కమిషనర్ రోనాల్డ్ రోస్**



హైదరాబాద్ మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి):శేరిలింగంపల్లి మండలం గోపనపల్లిలో ఎడ్లవానికుంట అన్యాక్రాంత చర్యలను లేక్స్ అధికారులు అరికట్టారు. జిహెచ్ఎంసి పరిధిలో 5.300 ఎకరాల ఎఫ్.టి.ఎల్ విస్తీర్ణంలో ఉన్న నోటిఫై వాటర్ బాడీ చెరువు పై కొందరు పట్టేదారులు అన్యాక్రాంతం కోసం ప్రయత్నించారు. వారు హై కోర్టు ను కూడా ఆశ్రయించారు. కోర్టు అదేశాని ఆసరా చేసుకొని వారు మొత్తం చెరువును ఆక్రమించుటకు చెరువు కట్టను తెగ కొట్టడంతో చెరువులో శిథిలాలు, బండరాళ్ల డంపింగ్ చర్యలను అరికట్టి చెరువును అన్యాక్రాంతం కాకుండా లేక్స్ అధికారులు నిరోదించారు.
శేర్లింగంపల్లి మండలం గోపనపల్లి గ్రామంలో ఉన్న జిహెచ్ఎంసి నోటిఫై చేసిన వాటర్ బాడీ ఇటీవల లేక్స్ డిపార్ట్మెంట్ చెరువు పునరుద్ధరణ, వివిధ అభివృాఎద్ధి



పనుల లైన ప్రధాన బాండ్ నిర్మాణం, ఇన్ లెట్ వునరుద్ధరణ ఫెన్సింగ్, మొదలైన పనులను నిర్వహిస్తుండగా చెరువు పైన గల సర్వేనంబర్ 71/1, 71/2 సంభందించిన పట్టేదారులు ట్యాంక్ బెడ్ లోని భూమి తన ఆస్తి అంటూ పేర్కొంటూ హై కోర్టు ను ఆశ్రయించారు. మిగతా 2లో

## స్వీపింగ్ మరిచిన సఫాయిలు

హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : పారిశుద్ధ్య కార్మికులు రోడ్లు ఊడ్చడం మరిచి పోవడంతో.... ప్రజలే స్వయంగా చీపురు పట్టి రోడ్లు ఊడ్చు కుంటున్నారు. కింగ్ కోటి భవనం పక్కన ఉన్న కామినేని హాస్పిటల్, మెథడిస్ట్ ఇంజనీరింగ్ కాలేజ్ లైన్ లో పారిశుద్ధ్య కార్మికులు రోడ్లు ఉడ్చడమే మరి చిపో యారని ఆ ప్రాంతవాసులు తెలిపారు. పారిశుద్ధ్య కార్మికులను సూపర్వైజ్ చేయాల్సిన శానిటరీ సూపర్వైజర్లు తమ విధులను గాలికి వదిలే యడంతో రోడ్లన్నీ చెత్తతో నిండి పోయాయి. మిగతా 2లో



# బస్తీ దవాఖానలతో పేదల చెంతకు మెరుగైన వైద్యం






**మొదటిపేజీ తరువాయి...**మేయర్ గద్వాల్ విజయలక్ష్మి రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమ శాఖ, హైదరాబాద్ జిల్లా ఇంఛార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ గారి తో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాద్ ప్రతిష్ట తను మరింత ఇమేజ్ పెంచేందుకు మౌలిక సదుపాయాల అభివృఎద్ధికి విశేష కృాఎషి చేయాలని ప్రణాళిక చేస్తున్నందున నగర వాసులకు మెరుగైన విద్య, వైద్యం అందించేందుకు కృాఎషి చేస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ... నగరంలో నిరుపేదలకు బస్తీ దవాఖానలు ఆరోగ్య సేవలు అందిస్తున్నాయని అన్నారు. హైదరాబాద్ నగరంలో 150 వార్డులు ఉండగా ప్రతి వార్డుకు రెండు బస్తీ దవాఖానాలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని, ఇప్పటివరకు 288 బస్తి దావకణాల ఏర్పాటు జరిగిందని త్వరలో మిగిలిన బస్తీ దవాఖానాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామన్నారు. బస్తీ దవాఖానాల్లో పలు రకాల టెస్టులు, మందులు పేదలకు ఉచితంగా పంపిణీ చేయడం జరుగుతుందని వీటిని నగరంలోని పలు ప్రాంతాల్లో పేద ప్రజలు వినియోగించుకుంటున్నారని మేయర్ అన్నారు.ఈ కార్యక్రమంలో ముషీరాబాద్ శాసన సభ్యులు ముఠా గోపాల్, డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గోపనపల్లి ఎడ్లవానికుంట అన్యాక్రాంతం కాకుండా చర్యలు చేపట్టాలి





**మొదటిపేజీ తరువాయి...** అట్టి సర్వేనంబర్ లో గల భూములు వ్యవసాయ భూములు ఇరిగేషన్ శాఖ చేస్తున్న తవ్వకాలను నిలుపి వేసి సాగుచేయుటకు అనుమతించాలని కోర్టును ఆశ్రయించారు.హై కోర్టు డబ్ల్యు పి నెంబర్.345/2024 తేదీ 5-6-2024 పెరా 6లో హైకోర్టు ఉత్తర్వుల ప్రకారం పట్టేదారు భూముల్లో జోక్యం చేసుకోకుండా పనులను చేసుకో వచ్చునని న్యాయ స్థానం లేక్స్ విభాగానికి ఆదేశాలు జారీ చేసింది. ఆస్తి, వ్యవసాయ భూములకు భంగం కలగకుండా అప్పటికే 95 శాతం పనులు పూర్తయ్యాయి. క్రమం తప్పకుండా తనిఖీలు చేస్తుండగా పట్టేదార్లు నిర్మాణ సామగ్రి బండరాళ్లు చెరువులో డంపింగ్ చేస్తుండగా పసి గట్టిన లేక్స్ అధికారులు గచ్చిబౌలి పోలీసుస్టేషన్ లో 5-07-2023న పట్టేదారుల పై ఎఫ్.ఐ.ఆర్ దాఖలు చేశారు. సర్వే నంబర్ 71/1,71/2 ప్రకాష్ , రాజు ఎడ్లవానికుంట ప్రభుత్వ ఆస్తిని దెబ్బతీసినందున ఇదే విషయాన్ని జిల్లా కలెక్టర్ రంగారెడ్డి నివేదించగా జిల్లా కలెక్టర్ వారికి నోటీస్ జారీ చేశారు.

సి.ఎస్.ఆర్ పద్దతి ద్వారా చెరువుల అభివృాఎద్ధి

ఈ విషయంలో వివిధ కార్పొరేట్ కంపెనీలు జిహెచ్ఎంసి పరిధిలో ఉన్న సరస్సుల పునరుజ్జీవనం, అభివృాఎద్ధి సి.ఎస్.ఆర్ ప్రోగ్రామ్ కింద దత్తత తీసుకున్న చెరువుల అభివృాఎద్ధికి మంచి ఉద్దేశంతో ముందుకు వచ్చాయి. ఆమోదించబడిన ప్రణాళికలు, డిజైన్‌ల ప్రకారం నీటిపారుదల శాఖ అధికారుల పర్యవేక్షణలో సి.ఎస్.ఆర్ ఏజెన్సీలు సరస్సు పునరుద్ధరణ పనులను చేపట్టాయి. ఫెన్సింగ్‌తో ఎఫ్.టీ.ఎల్ సరిహద్దులను రక్షించడానికి చెరువు చుట్టూ చేపట్టే పనులు, ల్యాండ్‌స్కేపింగ్, బ్యూటిఫికేషన్‌తో చెరువు చుట్టూ వాకింగ్ ట్రాక్‌ల అభివృాఎద్ధి, ఇన్‌లెట్‌లు, అవుట్‌లెట్‌లను మెరుగుపరచడం, చెరువులను శుభ్రపరచడం, డీసిల్టింగ్ మొదలైనవి చేయడం జరుగుతుంది. పెద్దచెరువు నల్లగండ్ల ఎఫ్‌టీఎల్ భూముల్లో సరస్సుల అభివృాఎద్ధి జరగలేదు. ఇంకా పెద్ద చెరువు గంగారం, పటేల్ చెరువు గోపి చెరువు మరియు గోపనపల్లి ట్యాంకుల అభివృాఎద్ధి కార్యకలాపాలు కూడా నిబంధనల ప్రకారం చెరువు బఫర్ జోన్‌లలో ఉన్నాయి. జంగంకుంట రెవెన్యూ అధికారులతో పరిశీలించి నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటు న్నారు. ఇంకా జిహెచ్ఎంసి కమీషనర్ అభివృాఎద్ధిని సరైన రీతిలో నిర్ధారించడానికి అన్ని సిఎస్ఆర్ సరస్సులను క్షేత్ర స్థాయిలో పరిశీలన చేస్తూ అవరమైన సూచనలు జారీ చేస్తూ పనులను పూర్తి చేసేందుకు లేక్స్ అధికారులకు ఆదేశాలు ఇస్తున్నారు.

# స్వీపింగ్ మరిచిన సఫాయిలు

**మొదటిపేజీ తరువాయి...** వీరందరిని సంఘటితం చేయాల్సిన అసిస్టెంట్ మెడికల్ ఆఫీసర్ ( ఏ ఎం హెచ్ ఓ) సైతం నిమ్మకు నీరెత్తినట్లుగా ఉండడంతో పారిశుద్ధ్య కార్మికులు చీపురులకు సెలవు చెప్పారు. ప్రజలు ఏం చేయాలో పాలు పోక వారే స్వయంగా చీపురులు పట్టి ఎవరి ఇంటి ముందు వారు, ఎవరి షాపు ముందు వారు వూడ్చుకునే దయనీయ పరిస్థితి కింగ్ కోటి ప్రాంతంలో దాపురించింది. వీరి వల్ల జిహెచ్ఎంసి కి చెడ్డ పేరు వస్తుందని పలువురు సూచించారు. శానిటరీ సూపర్వైజర్లు ఉదయం వచ్చి కార్మికుల నుంచి బయోమెట్రి తీసుకొని ,ఆ తర్వాత వారి సొంత పనులకు వెళ్లి ,మళ్లీ ముగింపు సమయంలో వచ్చి బయోమెట్రిక్ తీసుకొని కంటి తుడువు చర్యగా తమ విధులను నిర్వర్తిస్తున్నట్లు సమాచారం. కనుక డిప్యూటీ కమిషనర్ కల్పించుకొని పారిశుద్ధ్యాన్ని నిర్లక్ష్యం చేస్తున్న ఏఎంహెచ్వో, శానిటరీ సూపర్వైజర్లపై దృాఎష్టి పెట్టాలని పలువురు తెలిపారు. సానిటరీ సూపర్వైజర్లు , సఫాయి కార్మికులతో కుమ్మక్కై.. నకిలీ వేలిముద్రల దందాలు బయటపడుతున్న నేపథ్యంలో... ఈ సెక్టర్లో పనిచేస్తున్న కార్మికులను ,వీరిని పర్యవేక్షిస్తున్న సానిటరీ సూపర్వైజర్ పనితనాన్ని కూడా పరిశీలించాలని పలువురు తెలిపారు.

# వాటర్ వర్క్స్ అధికారులతో ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి సమీక్ష

**మొదటిపేజీ తరువాయి...** అధికారులు మాట్లాడుతూ నూతన వాటర్ లైన్స్ పనులు నూతన వాటర్ వర్క్స లైన్స్ మంజూరు అయిన కాలనీలు ఆటో నగర్ సెక్షన్ నందు-తిరుమల నగర్ కాలనీ,డిఫెన్స్ కాలనీ,సావిత్రిబాయి పూలే కాలనీ,ఆర్టీసీ మద్దూర్ కాలనీ,లక్ష్మీ భవాని కాలనీ,వెంకటేశ్వర కాలనీ,లక్ష్మీ నగర్, స్వాతి రెసిడెన్సి,బ్లడ్ బ్యాంక్ కాలనీ,ప్రియదర్శని కాలనీ,వసంత్ విహార్ టు మహేశ్వరి కాలనీ,ఆకాష్ నగర్,జెల్లా యాదవ్ నగర్.కమల నగర్ సెక్షన్ లో అల్లూరి కాలనీ,దుర్గా నగర్, విజయ నగర్ కాలనీ.నాగోల్ సెక్షన్ లో పతుళ్ళ గూడ విలేజ్,దేవిరెడ్డి సుధీర్ రెడ్డి కాలనీ,శ్రీ గణేష్ నగర్ లలో పనులు త్వరలో ప్రారంభించడం జరుగుతుంది అని తెలిపారు. కార్యక్రమంలో ఎల్.బి.నగర్ సర్కిల్ వాటర్ వర్క్స జీ.ఏం.శ్రీనివాస్ రెడ్డి,రాజ్ గోపాల్,రాజు,వాహిణి తదితరులు పాల్గొన్నారు.

### గౌరీ శంకర్ సోనీ ఆధ్వర్యంలో....

# బిజెపి ఓబిసి మోర్చా సామాజిక సమ్మేళనం



చార్మినార్, మేజర్ న్యూస్:హైదరాబాద్ పార్లమెంట్ చార్మినార్ అసెంబ్లీ బిజెపి ఓబిసి మోర్చా గోల్కొండ జిల్లా కార్యదర్శి గౌరీ శంకర్ సోనీ ఆధ్వర్యంలో ఓబిసి మోర్చా సామాజిక సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి.. ముఖ్య అతిధి ఓబిసి మోర్చా కార్యదర్శి మోకాళ్ళ వెంకటేష్, ఐటీ సెల్ కన్వీనర్ ప్యారసాని వెంకటేష్ .. మోర్చా జిల్లా అధ్యక్షులు ఉదయ్ కుమార్ ,ప్రధాన కార్యదర్శి నర్సింగరావు ఉపాధ్యక్షులు కరణ్ జై, ప్రకాష్ గౌడ్ స్థానిక కుల సంఘాల సభ్యులు ,మహిళలు పాల్గొన్నారు.

# కొంపల్లిలో వెలుస్తున్న అక్రమ షెడ్లు

**-ప్రభుత్వం మారినా తీరుమారని అధికారులు**

**-లంచాలకు లాలూచీపడి పట్టించుకోని టౌన్ ప్లానింగ్ అధికారులు**

**-మూడు పువ్వులు,ఆరు కాయలుగా అక్రమ షెడ్ల దందా**

**-అక్రమ షెడ్లపై చర్యలు తీసుకోవాలంటున్న ప్రజలు**







కొంపల్లి, మేజర్ న్యూస్:అధికారుల నిర్లక్ష్యంతో కొంపల్లి మున్సిపల్ పరిధిలో షెడ్లు వెలుస్తున్నాయి. ప్రభుత్వ మారిన అధికారుల తీరు మారకపోవడంతో కొంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని దూలపల్లి పారిశ్రామికవాడలో అనుమతులు లేకుండా షెడ్లు నిర్మిస్తున్నారు. దీని మూలంగా ప్రభుత్వ ఆదాయానికి గండి పడుతుంది. గత ప్రభుత్వ హాయాంలో యధావిధిగా అక్రమ షెడ్లు వెలిసినప్పటికీ అధికారులు ఏమాత్రం పట్టించుకోలేదు. సుతం రాష్ట్రంలో అధికార మార్పిడి జరిగినప్పటికీ కొంపల్లి మున్సిపాలిటీలో మాత్రం ఏదీ మారలేదు. అక్రమ షెడ్ల వద్ద మున్సిపాలిటీ టౌన్ ప్లానింగ్ అధికారులు మామూలు తీసుకొని చూసి చూడనట్లు బదులు వేయడంతో అక్రమ షెడ్ల దందా మూడు పూవులు ఆరు కాయలుగా కొనసాగుతోంది. తెలంగాణ రాష్ట్రంలో అక్రమ దారులపై కఠిన చర్యలు తీసుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి హెచ్చరించినప్పటికీ కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని కొంపల్లి మున్సిపాలిటీలో మాత్రం అక్రమ దందా యధావిధిగా కొనసాగుతోంది. మున్సిపల్ పరిధిలో నిర్మిస్తున్న అక్రమ షెడ్ల మూలంగా స్థానికులకు ఇబ్బందులతో పాటు కాలుష్యం సమస్య కూడా తలెత్తుతుందని స్థానికులు ఆరోపిస్తున్నారు. ప్రజల పన్నులచే, ప్రభుత్వ జీతభత్యాలు తీసుకుంటున్న మున్సిపల్ అధికారులు ప్రజా ఆదాయానికి గండి పడుతున్న ఎందుకు పట్టించుకోవడంలేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. సంబంధిత ఉన్నతాధికారులు వెంటనే చర్యలు తీసుకొని కొంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని దూలపల్లి లో అక్రమంగా నిర్మిస్తున్న షెడ్యూలం తొలగించి, నిర్మాణదారులపై కఠిన చర్యలు తీసుకొని ప్రభుత్వ ఆదాయానికి గండి పడకుండా చూడాలని స్థానిక ప్రజలు ముక్తకంఠంతో కోరుతున్నారు.

# వైద్యశాల, పాఠశాల ప్రారంభం

ముషీరాబాద్,మేజర్‌న్యూస్ :పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కు నూతన భవనం బీ ఈ సంస్థ 3.12కోట్లతో నిర్మించ్చింది.శ్రీనివాస్ రెడ్డి బీ ఈ చైర్మన్ –ఇందిరా దాట్ల ఆనందకుమార్ ప్రభాకర్ వర్మ మణిపాల్ రెడ్డి కృష్ణ చైతన్య పాల్గొన్నారువిజయ కుమార్ దా ట్ల ఫౌండేషన్ ఈ ఆరోగ్య కేంద్రాన్ని సొంత నిధులతో నిర్మించింది.ముషీరాబాద్ భోలకపుర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు దీన్లో ఉన్నాయి.మంత్రి పొన్నం ప్రభాకర్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ రాజ్య సభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్ ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు.ఇదే క్రమం లో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ను ప్రారంభించారు.మన బస్తీ మన బడి లో భాగంగా 57.04లక్షలతో పాఠశాల ఆధునీకరణ బెంచీలు మౌలిక వసతుల కల్పన నిర్వ హించారుస్కూల్ కి రంగులు వేశారు.సుమారు 400మంది విద్యార్థులు తెలుగు ఉర్దూ ఇంగ్లీష్ మీడియం ల్లో శిశు నుండి 5వ తరగతి వరకు చదువుకుంటున్నారు.బీ ఆర్ ఎస్ కాంగ్రెస్ మజ్లీస్ నేతలు ఈ కార్య క్రమం లో పాల్గొన్నారు.ప్రోటోకాల్ పాటించలేదని బానార్స్ పై తమ ఫోటోలు లేవని నేతలు అలగడం వాగ్వాదానికి దిగి ఆగ్రహం చూపడం ఈ కార్య క్రమాలు కొసమెరువు.
– ముషీరాబాద్ మేజర్ న్యూస్

# 6న 'అరుణోదయం' నాటిక...



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : రాధఅసోసియేషన్ అధ్యక్షులు జి.సత్యనారాయణ,కార్యదర్శి ఏ.రాఘువమ్మ ఆధ్వర్యంలో సంస్థ 25వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని ,ప్రపంచ రంగస్థల దినోత్సవ సందర్భంగా ఈనెల 6న సాయంత్రం 6గం.లకు అరుణోదయం నాటికనుప్రదర్శిస్తున్నారు. నెహ్రూనగర్, మల్లాపూర్‌లో జరిగే ఈ నాటికలో ఐరేని రమేశ్‌గౌడ్,మనుప్రియ, ఆర్.సత్యనారాయణ, డి.జంగయ్యగౌడ్‌లు నటిస్తున్నార. అరుణోదయంనాటిక రచన ,దర్శకత్వం, నిర్వహణ మాడుగుల కృష్ణమోహన్ .ఎంవీఎస్ ఫణీందర్,ఎంవీ సాయిపవన్, దాసరి అరవిందరాజ్, ఎస్‌వాసుదేవరావులను సత్కరించనున్నారు.ఈమేరకు మాడుగుల,ఏ.రాఘువమ్మ ఓప్రకటనలో తెలిపారు.తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో ఈ కార్యక్రమాన్నినిర్వహిస్తున్నారు.

## దేశం గర్వించేలా యువత జీవితాలను తీర్చిదిద్దుకోవాలి




హైదరాబాద్ మేజర్ న్యూస్ : ఎందరో మహానుభావులకు జన్మనిచ్చిన భారతదేశంలో పుట్టిన యువత దేశ ప్రతిష్టను ఇనుమడింపజేసేలా జీవితాలను తీర్చిదిద్దుకోవాలని అవేకనింగ్ ద యూత్ విత్ ఇన్ కార్యక్రమంలో సత్య సాయి సెంట్రల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ రత్నాకర్ పేర్కొన్నారు. గచ్చిబౌలి స్టేడియంలో సత్యసాయి సేవా సంస్థ హైదరాబాద్ జిల్లా ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. 56 కళాశాలకు చెందిన సుమారు ఆరు వేల మంది విద్యార్థిని విద్యార్థులు ఇందులో పాల్గొన్నారు. ముఖ్య అతిథిగా హాజరైన రత్నాకర్ కీలక ఉపన్యాసం చేశారు. ఎంతో పుణ్యం చేసుకుంటేనే ఆధ్యాత్మికతను ప్రపంచానికి బోధించిన దేశంలో జన్మించామన్న విషయాన్ని మరవకూడదన్నారు. ఈ దేశంలో ఉన్న ప్రేమ, దయ గుణాలు ప్రపంచంలో ఇక్కడ కనిపించవని అన్నారు. అంతటి ఘన చరిత్ర కలిగిన దేశంలో పుట్టిన యువత తమ వైఫల్యాలకు ఇతరులను బాధ్యులను చేయడం సరికాదన్నారు. సత్యసాయిబాబా బోధించిన విధంగా మన జీవితాలకు మనమే బాధ్యులమని గ్రహించి ముందుకు సాగాలని సూచించారు. అభివృద్ధిలో దూసుకుపోతున్నా దేశంలో వృద్ధాశ్రమాలు పెరిగిపోవడం ఆవేదన కలిగిస్తుందన్నారు. ఈ ప్రపంచానికి మనల్ని పరిచయం చేసిన తల్లిదండ్రులే ప్రత్యక్ష దైవాలని సత్యసాయి సూచించారని అన్నారు. తల్లిదండ్రుల త్యాగాలను నిరంతరం నెమరు వేసుకుంటూ వృద్ధాప్యంలో వారి సేవలో తరించాలని కోరారు. గ్రామ సేవే రామ్ సేవ అని సమాజ సేవ కార్యక్రమాల్లో పాల్గొంటూ దేశ అభివృద్ధి కి దోహదపడాలని సూచించారు. సత్యసాయి అందరినీ ప్రేమిస్తూ అందరిని సేవించాలని సత్య సాయి ఇచ్చిన నినాదాన్ని మరవకూడదని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఎస్ ఎం యూఎస్ ఇండియా సీనియర్ డైరెక్టర్ రమేష్ కున్నట్, అడ్వైజర్ యూఎస్ కన్సోలేట్ అనిత్ర లెహరి, సత్యసాయి సేవా సంస్థ తెలంగాణ శాఖ అధ్యక్షులు వెంకట్రావు, హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు మల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. అనంతరం నిర్వహించిన సంగీత విభావరి విద్యార్థిని విద్యార్థులను ఎంతగానో ఆకట్టుకున్నది.

# 7న ముగింపులేని కథలు ఆవిష్కరణ

ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్‌న్యూస్ శ్రీకళానికేతన్ ఆధ్వర్యంలో ముగింపులేన కథలు –పుస్తకావిష్కరణసభ రవీంద్రభారతిలో ఈనెల 7న నిర్వహిస్తున్నారు.నెమలికంటి తారకరామారావు ఈ కథల్ని రచించారు.ఈమేరకు సాధు శ్యాంప్రసాద్ అధ్యక్షులు శ్రీకళానికేతన్ ఓప్రకటనలోపేర్కొన్నారు.డా.ఓ.శ్రీనివాసరెడ్డి,డా.ఓలేటిపార్వతీశం,పద్మశ్రీ ఆచార్యఇనాక్,,ఏ.యన్.జగన్నాథశర్మ,రామవరపు గణేశ్వరరావు,,కటంగూరుహరీశ్‌రెడ్డి,జొన్నకూటి సాంబశివరావులు అతిథులుగా పాల్గొంటున్నారు.

# అర్చక ఉద్యోగుల ఆరోగ్య భద్రతకై ఇన్సూరెన్స్ అమలు

- అర్చక వెల్ఫేర్ బోర్డు సమావేశంలో తీర్మానం
- మొదటగా 50 వేల లోపు వేతనాలు పొందుతున్న వారికి అమలు



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : దేవాదాయ శాఖ అర్చక వెల్ఫేర్ బోర్డు సమావేశం సోమవారం బొగ్గులకుంటలోని దేవాదాయ శాఖ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సమావేశంలో అర్చక వెల్ఫేర్ బోర్డు చైర్మన్ నవీన్ మిట్టల్, కమిషనర్ అనిల్ కుమార్, అడిషనల్ కమిషనర్ కృష్ణవేణి మరియు రిటైర్డ్ హైకోర్టు జడ్జి శ్రీ వామన్ రావు పాల్గొని పలు తీర్మానాలను ప్రతిపాదించారు. మొదటగా రూ. 50 వేల లోపు వేతనాలు పొందుతున్న అర్చక ఉద్యోగులకు ఆరోగ్య రక్షణ కొరకై హెల్త్ ఇన్సూరెన్స్ ను ప్రవేశపెట్టాలని నిర్ణయించారు. ఈ సౌకర్యం గ్రాంట్ ఇన్ ఎయిడ్ ద్వారా వేతనాలు పొందుతున్న వారందరికీ వర్తిస్తుందని ప్రకటించారు. వెల్ఫేర్ బోర్డు పదవీకాలం మరో రెండు సంవత్సరాలు ఉన్నందుకు అర్చకుల సంక్షేమం కోసం మరిన్ని పథకాలు ప్రవేశపెట్టనున్నట్టు బోర్డు సభ్యులు కాండూరి కృష్ణమాచారి తెలిపారు. ఈ సమావేశంలో వెల్ఫేర్ బోర్డు సభ్యులు చిలకమర్రి శ్రావణ కుమారాచార్యులు, జక్కావురం నారాయణస్వామి, తదితరులు పాల్గొన్నారు.

## కుమ్మరులు ఆర్థికంగా ఎదిగేందుకు ప్రభుత్వం సహాయం అందిచాలి : రాష్ట్ర అధ్యక్షుడు శివానంద్



కాప్రా, మేజర్ న్యూస్.. కుమ్మరులు ఆర్థికంగా ఎదిగేందుకు ప్రభుత్వం సహాయ సహకరాలు అందిచాలని కుమ్మకార్ ప్రజాచతిమహనంగ్ రాష్ట్ర అధ్యక్షుడు మిరుదొడ్డి శివానంద్ అన్నారు. సోమవారం చిన్న చర్లపల్లిలో చర్లపల్లి శాలివాహన (కుమ్మరి) సంఘం అధ్యక్షుడు కొక్కొండ బాల్ రాజు ప్రజాపతి అధ్వర్యంలో నిర్వహించిన వనభోజన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిదిగా పాల్గొన్నారు. ఈనందర్భంగా చర్లపల్లిలో కుమ్మరి సంఘంకు కేటాహించిన స్థలంలో మోదటిసారిగా తయారు చేసిన కుండలు, వాటర్ బాటిల్లను ఆయన పరిశీలించి అభినందించారు. అనంతరం కుటుంబ సభ్యులుతో కలసి అందరు వనభోజనం చేశారు. ఈసందర్భంగా చర్లపల్లి కుమ్మరి సంఘం అధ్యక్షుడు బాల్రాజు మాట్లాడుతూ రానున్న వేసవికాలంలో ప్రజలకు ఉపయోగపడేలా ప్రత్యేకంగా వాటర్ బాటిల్లతో పాటు కుండలు, రంజన్లు, తయారు చేస్తున్నమని తెలిపారు. ప్రత్యేకంగా ప్రజల ఆరోగ్యం కోసం పాత రోజులను గుర్తు చేసుకునేలా అన్నం, కూరలు వండుకునే మట్టిపాత్రలను తయారు చేస్తున్నామని తెలిపారు. ప్రభుత్వం తరుపున తమకు పాటు మెకింగ్ మిషన్, పాటు హిటింగ్ మిషన్లు అందించాలని కోరారు. ఈకార్యక్రమంలో కుమ్మరి సంఘం ప్రధాన కారదర్శి దొమ్మట నాథం, నాయకులు కొక్కొండ రవి, దొమ్మట సురేష్, డొమంమాట మల్లేష్, కొక్కొండ పెద్దరాజు, కొక్కొండ చిన్న రాజు, కొక్కొండ రాము, బొమ్మట వినోది, దొమ్మాట కిషోర్, యాదగిరి, మహిష, సురేష్, నవీన్, నాగరాజు, అయజయ్య, బాలనార్సింహ్మ, దర్శన్, లింగమ్మ, అక్క, అనసూయ, లక్ష్మి, సత్తమ్మ పాల్గొన్నారు.

# ఎన్జీఓస్ కాలనీలో వేద మూర్తులు

## డాక్టర్ బ్రహ్మశ్రీ అన్నదానం చిదంబర శాస్త్రికి అభినందన సత్కారం



వనస్థలిపురం,మేజర్‌న్యూస్:శ్రీ గణేష్ దేవాలయం ఎన్జీఓస్‌కాలనీ, శ్రీ గణేష్ దేవాలయ సేవా సమితి వనస్థలిపురం లో 5 వందల సంవత్సరాల నుండి భారత ప్రజల కోరిక అయిన అయోధ్యలో నూతనంగా నిర్మించిన రామ మందిరంలో శ్రీ బాలరాముని విగ్రహప్రతిష్టాపన సందర్భంగా యంత్ర జప సంస్కారము స్థానం చేసిన రామ కార్యంలో భాగస్వామి అయిన సూక్తి సుధాకర్ ఆధ్యాత్మిక రత్న వైద్యం ప్రవచన ప్రభాకర అభినవ రామదాసు బిరుదాంకితులు డాక్టర్ బ్రహ్మశ్రీ అన్నదానం చిదంబర శాస్త్రికి ఆదివారం రాత్రి అభినందన సత్కారం జరిగింది. ఈ సందర్భంగా వనస్థలిపురం భక్త సమాజం వారు పెద్దలు సిహెచ్. మంగపతిరావు, శేషాచలపతి, పెళ్ళూరి సత్యనారాయణమూర్తి, రవిశర్మ, శిరిపురం అప్పారావుల సమక్షంలో అందరి సహకారంతో బ్రహ్మశ్రీ వద మూర్తులు అన్నదానం చిదంబరం శాస్త్రికి వనస్థలిపురం భక్త సమాజం తరపున సత్కారం చేసి వారిని సన్మానించినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ అవకాశం కల్పించినందుకు శ్రీ గణేష్ దేవాలయ సేవా సమితికి వనస్థలిపురం భక్త సమాజం అధ్యక్షులు సి.హెచ్.వి.ఆర్.కె మూర్తి ధన్యవాదాలు తెలియజేశారు.

# బట్టలు పంపిణి చేసిన బిఆర్ఎస్ నాయకులు




కాప్రా, మేజర్ న్యూస్.. సామాజిక సేవా కార్యక్రమంలో భాగంగా పేదలకు, ప్రభుత్వ పాఠశాలలకు సహాయం అందిచేందుకు స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావడం అభినందనీయమని బిఆర్ఎస్ నాయకులు జౌండ్ల ప్రభాకర్రెడ్డి, బొడిగే రాజుగౌడ్ అన్నారు. వెంకటేశ్వం, రుక్మిణమ్మల జ్ఞపకార్థం రవీందన్రాథ్ గుప్తా సమకుర్చిన బట్టలు, చీరలను చర్లపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో పేద విద్యార్థులకు పంపిణి చేశారు. ఈనందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో పేదలకు బట్టలు అందించడం సంతోషకరమని అన్నారు. ఈసందర్భంగా స్వచ్ఛంద సంస్థ ప్రతిదులను వారు అభినదించి సన్మానించారు. ఈకార్యక్రమంలో స్వచ్ఛంద సంస్థ ప్రతినిదులు అరుణ, శ్వేత, ప్రాథమిక, జిల్లా పరిశత్ పాఠశాలల ప్రధానఉపాధ్యాయులు షాలినీ, శోభ, విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## 'అక్షరయాన్' మహిళాసంబురాలు నేడు

ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్‌న్యూస్ : అక్షరయాన్ తెలుగు మహిళారచయిత్రుల ఫౌండేషన్ ఆధ్వర్యంలో రవీంద్రభారతిలో ఉదయం 10గం.లకు మహిళాసంబురాలు –నిర్వహిస్తున్నారు.ముఖ్యఅతిథిగా డా.హైమవతి భీమన్నహాజరవుతున్నారు.డా.ఆలూరి విజయలక్ష్మి,డా.బండా సరోజన,డా.లక్కరాజు నిర్మల,రాణినల్లమోతు అతిథులుగా హాజరవుతారని అక్షరయాన్ అధ్యక్షురాలు అయినంపూడి శ్రీలక్ష్మి,విశ్వైక ఓ ప్రకటనలో తెలిపారు.సీతాస్ చారిటబుల్ ట్రస్ట్ ,అక్షరయాన్ సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాయి.

## జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిని మేడ్చల్ నుంచి మల్కాజిగిరికి మర్చాలని వినతి



కాప్రా, మేజర్ న్యూస్...జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిదిని 25 కిలోమీటర్ల దూరంలో ఉన్న మేడ్చల్ కోర్టు నుంచి పక్కనే ఉన్న మల్కాజిగిరి కోర్టుకు మార్చాలని కోరుతూ మల్కాజిగిరి కోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రాంచంద్రరెడ్డి బార్ అసోసియేషన్ ప్రతినిధులతో కలసి సోమవారం రాచకొండ పోలీస్ కమిషనర్ తరుణ్ జోషికి వినతిపత్రం అందజేశారు. జవహర్నగర్ స్టేషన్ పరిదిలోని కక్షిదారులు, కేసులకు సంభదించి ప్రజలు 25 కిలోమీటర్ల దూరం వెల్లాలంటే ఇబ్బంది పడుతున్నరని తెలిపారు. సానుకులంగా స్పందించిన కమిషనర్ త్వరలోనే హైకోర్టుకు లేక రాసి జవహర్నగర్ పోలీస్ స్టేషన్ పరిదిని మల్కాజిగిరి కోర్టుకు మార్చేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. పోలీసు సిబ్బంది సైతం మేడ్చల్ వెల్లాలంటే ఇబ్బంది పడుతున్నరని తెలిపారు. ఈకార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రతినిదులు ఒ.లక్ష్మి నర్సిహ్మ, కె.యాదగిరిరావు, అర్.హేమంత్రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**PASSPORT LOST**
Myself P Samba Siva Reddy lost my Passport (passport number: W4067911) . I travel Nizampet to JNTU. If anyone found please call me on 9989689788 or handover at nearest police station.

# కాంగ్రెస్ పార్టీలో చేరిన శేరిలింగంపల్లి బిఆర్ఎస్ నాయకులు



శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : హాఫీజ్ పెట్ డివిజన్ రామకృాఎష్ణ నగర్ కు చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు విష్ణు రెడ్డి ఆధ్వర్యంలో సుమారు 50మంది కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ గారి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మార్గదర్శకంలో, మున్సిపల్ శాఖమంత్రి దుద్దిల శ్రీధర్ బాబు దిశనిర్దేశంలో శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృాఎద్ధికి కృాఎషి చేస్తామని,రానున్న రోజుల్లో అభివృాఎద్ధి పనులు పూర్తి స్థాయిలో చేపట్టడం జరుగుతుందని,హాఫీజ్ పెట్ డివిజన్ అభివృాఎద్ధికి 2009 నుంచి మాపై నమ్మకంతో మా వెంటా నడుస్తున్న ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు శేరిలింగంపల్లి ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శేరిలింగంపల్లి నియోజకవర్గన్ని అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలబెడుతా,హాఫీజ్ పెట్ ప్రజలకు శాశ్వత పరిష్కారం చూపేవిధంగా అభివృాఎద్ధి పనులు పూర్తి చేయిస్తానని,నియోజకవర్గ పరిధిలోని అన్ని డివిజన్లలో అభివృాఎద్ధి పనులు సంబంధిత అధికారుల దృాఎష్టికి తీసుకువెళ్లి ముమ్మరంగా పూర్తి చేసేలా కృాఎషి చేస్తామని,హాఫీజ్ పెట్ డివిజన్ అభివృాఎద్ధికి బాటలు వేస్తూ, మౌళికవసతులు కల్పనకు పెద్దపిట వేస్తామని,నాణ్యత విషయంలో ఎక్కడ రాజీ పడకుండా, ప్రజలకు సౌకర్యవంతమైన,మెరుగైన జీవన విధానాన్ని,సౌకర్యం కల్పించడం కోసం తమ శాయశక్తుల కృాఎషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మనెపల్లి సాంబశివరావు,శ్రీనివాస్ గౌడ్, రాం బాబు,నాగేశ్వరరావు,వీరభద్రరావు,విష్ణు,ఆనంద్ రావు,కే న్నడీ, రామసుబ్బారెడ్డి, ప్రకాష్,విష్ణు, వెంకట్రామిరెడ్డి, ఉపేందుర్, నారాయణ, చంద్రమోహన్,కోటేశ్వరరావు,సత్యనారాయణ,శ్రీనివాస్ రావు,గాంధీ, నరేష్,శివ, కళ్యాణ్, సుమన్,శ్రీనివాస్ రెడ్డి,తిరుమల రెడ్డి,శశిధర్ రెడ్డి, రంగారావు, పభ్రాకర్, దశరథ్ రామ్, బాషా,అలీ,సాదిక్,రమేష్ బాబు,కృాఎష్ణ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, శ్రీనివాస్ కుమార్, నరేందర్ కుమార్,సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు..

# చర్లపల్లి పారిశ్రామికవాడలో ఎమ్ఎస్ఎమ్ఎ ఎగ్జిబిషన్ ప్రారంభం






కాప్రా, మేజర్ న్యూస్.. పారిశ్రామిక ఉత్పత్తులు విక్రహించుకునేందుకు, ప్రదర్శించేందుకు ఎగ్జిబిషన్లు ఎంతగానో ఉపయోగపడుతాయని సిబి జనరల్ మ్యానేజర్ రాజేందఅ్రస్థాన అన్నారు. చర్లపల్లి పారిశ్రామికవాడలో సిఐఎ అడిటోరియంలో సిఐఎ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన మూడవ ఎమ్ఎస్ఎమ్ఎ ఎగ్జిబిషన్ను సిఐఎ అధ్యక్షుడు గోవింద్ రెడ్డి, చర్లపల్లి ఐలా అధ్యక్షుడు జెక్క రోషిరెడ్డి, టిఫ్ అధ్యక్షుడు సూధీర్రెడ్డి, స్మాల్ ఇండస్ట్రీస్ అసోసియేషన్ అధ్యక్షుడు భాస్కర్రెడ్డిలతో కలసి ప్రారంభించారు. మూడు రోజుల పాటు నిర్వహించే ఎగ్జిబిషన్లో 105 స్టాల్లను ఏర్పాటు చేశారు. ఈనందర్భంగా వారు మాట్లాడుతూ ఈఎగ్జిబిషన్లో పారిశ్రామికవాడలో వినియోగించే అన్ని రకాల వస్తువులను ప్రదర్శించారు. పారిశ్రామిక ఉత్పత్తులతో పాటు బ్యాంక్ల స్టాల్స్ను ఏర్పాటు చేశారు. పరిశ్రమలలో తయారు చేసే వస్తువులను విక్రహించుకునేందుకు ఈఎగ్జిబిషన్ ఉపయోగపడుతుందని అన్నారు. ఈనందర్భంగా బ్యాంక్లవారితో పారిశ్రామికవేత్తలకు సరళంగా రుణాలు ఇచ్చేలా మాట్లాడినట్టు తెలిపారు. ఈకార్యక్రమంలో ఫేజ్ 3 అధ్యక్షడు మియ్యాపురం రమేష్, చంద్రవేఖర్రెడ్డి, మిరుపాల గోపాల్రావు, జిఎన్రెడ్డి, మోహన్, మూర్తి, ఎన్అర్సెరెడ్డి, గంగాధర్బాబు, వినోద్, దత్తా, రమేష్కృష్ణ, రాము, అర్ఎలెన్రెడ్డి, శ్రీనివాస్, వెంకట్రంరెడ్డి పారిశ్రామికవేత్తలు తదిరతులు పాల్గొన్నారు.

# స్థానిక సమస్యల పరిష్కారానికి చర్యలు

**-కార్పొరేటర్ శాంతి శ్రీని వాస్ రెడ్డి**



అల్వాల్ మేజర్ న్యూస్ అల్వాల్: కాలనీలలో నెలకొ న్న స్థానిక సమస్యల పరి ష్కారానికి సత్వర చర్య లు తీసుకుంటానని అల్వాల్ డివిజన్కార్పొరేటర్ శాంతి శ్రీని వాస్ రెడ్డి అన్నారు. సోమవారం ఆమె డివిజన్ పరిధిలోని దినకర్ నగర్ రోడ్ నెం.17, శ్రీనివాస నగర్లలో అధికారులతో కలిసి పర్యటించారు.ఈ సంద ర్భంగా ఆమె స్థానికు లను వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రోడ్లు,ఓపెన్ డ్రెయిన్, పారిశు ధ్యం, దోమల బెడద తదితర సమస్యలను పరిష్కారించాలని స్థాని కులు కార్పొరేటర్ ను కోరారు. దీనికి సానుకూ లంగా స్పందించిన కార్పొ రేటర్ మాట్లాడుతూ.., ఆయా సమస్యలు పరి ష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని తెలిపా రు. ఈ కార్యక్రమంలో డీఈఈ రంజిత్, ఏఎంఓ హెచ్ నిర్మల, ఎస్ ఎస్ ప్రభాకర్, ఎస్ ఎఫ్ఎ బాల రాజ్, వర్క్ ఇన్స్పెక్టర్ రామారావు, చందు, హెచ్ ఎం డబ్ల్యూ ఎస్ ఎస్ బీ శేఖర్, ఇమ్రాన్, మల్లేష్ గౌడ్, వీణ, అరుణ్, పోచ య్య, అంజయ్య తదిత రులు పాల్గొన్నారు.

# నగరాభివృద్ధిలో ఎంతో కీలకమైన ప్రాజెక్టులపై సీఎం రేవంత్ రెడ్డి దృష్టి : నర్సారెడ్డి భూపతి రెడ్డి



దుండిగల్ మేజర్ న్యూస్ : నగరాభివృాద్ధిలో ఎంతో కీలకమైన ఈ ప్రాజెక్టులపై సీఎం రేవంత్ రెడ్డి దృాఎష్టి పెట్టారని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతి రెడ్డి పేర్కొన్నారు. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొనే ఈ నెల 9వ తేదీన మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గం, మేడ్చల్ నియోజకవర్గంలోని కండ్లకోయలో బహుళ ప్రయోజనాలతో ఐటీ పార్కు శంఖుస్థాపన జరగనున్న నేపథ్యంలో ఆ వేదిక కార్యక్రమం నిర్వహణ ఏర్పాట్లను మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, జిల్లాకు చెందిన ముఖ్య నాయకులతో కలిసి టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతి రెడ్డి పరిశీలించారు.

# అభివృద్ధి పనులు...



ముషీరాబాద్ మేజర్ న్యూస్ :ముషీరాబాద్ నియోజకవర్గం లోని కవాడిగూడ డివిజన్ దోమలగూడ ఈ సేవ దగ్గర 12 లక్షల వ్యయంతో; దోమలగూడ పూలుబాగ్ ఐదు లక్షల వ్యయంతో, ఎల్ఐసి ఆఫీస్ దగ్గర 10 లక్షల వ్యయంతో శివరేజ్ పైప్ లైన్ పనులను ప్రారంభించిన ముషీరాబాద్ శాసనసభ్యులు ముఠాగోపాల్ , స్థానిక కార్పొరేటర్ రచన శ్రీ బిఆర్ఎస్ రాష్ట్ర యువ నాయకులు ముఠా జైసింహ, స్థానిక డివిజన్ ప్రెసిడెంట్ వల్లాల శ్యామ్ యాదవ్, కార్యదర్శి సాయి కృాఎష్ణ, టిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఎస్ యాదగిరి, ప్రభాకర్, మీడియా ఇంచార్జ్ ముచ్చకుర్తి ప్రభాకర్, వల్లాల శ్రీనివాస్, రాజశేఖర్ గౌడ్, రాజేష్, కరిక కిరణ్, శ్రీహరి, సందీప్, పాస్పోర్ట్ శ్రీనివాస్, శ్రీకాంత్, తడకల శేఖర్, సంతోష్ యాజాజ్, జరమండలి అధికారి డీజే కార్తీక్ రెడ్డి పాల్గొన్నారు.

## సహభావన టౌన్షిప్ ఎ బ్లాక్ నూతన కార్యవర్గం ఎన్నిక

**అధ్యక్షులుగా పట్నాల విశ్వేశ్వర్రావు, ప్రధాన కార్యదర్శిగా భూంపల్లి ప్రవీణ్రెడ్డి**



వనస్థలిపురం,మేజర్న్యూస్ఃనాగోల్ డివిజన్ పరిధిలోని బండ్ల గూడ సహభావన టౌన్షిప్ ఎ బ్లాక్ ఫ్లాట్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఎన్నికలు పోటాపోటీగా జరిగాయి. రిటర్నింగ్ అధికారి కెఎల్ శ్రీనివాసరావు పర్యవేక్షణలో నిర్వహించిన ఎన్నికల్లో పట్నాల విశ్వేశ్వర్రావు, ఫ్యానెల్, ఆత్మారావు చావలి ఫ్యానెల్, సొమ్ముటి శివకుమార్ ఫ్యానెల్ పోటీలో నిలవగా అధ్యక్షునిగా పట్నాల విశ్వేశ్వర్రావు 42 ఓట్ల మెజార్టీతో ఘన విజయం సాధించారు. ఉపాధ్యక్షులుగా కొలను గణేష్, జనరల్ సెక్రటరీగా భూంపల్లి ప్రవీణ్రెడ్డి, కోశాధికారిగా కె.వి.ఎల్.ఎన్ మూర్తి, సెక్రటరీగా వలిశెట్టి సత్యనారాయణ, జాయింట్ సెక్రటరీగా వేముల శ్రీనివాస్రావు, అసిస్టెంట్ కోశాధికారిగా వెల్లంపల్లి వేణుకుమార్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా మన్నెం అవినాష్లు విజయం సాధించినట్లు కొత్త కార్యవర్గం తెలిపింది. ఈ సందర్భంగా మరో 8 మంది కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నట్లు వారు తెలిపారు.

## భూపేష్ గుప్తా నగర్లో గౌసేపాక్ చీల్లా దగ్గర గార్మీ షరీఫ్ ఉత్సవాలు



కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ :హస్తినాపురం డివిజన్ భూపేష్ గుప్త నగర్ కాలనీ లో గౌసేపాక్ ఛీల్లా దగ్గర సోమవారం గార్మి షరీఫ్ ఫాతేహలు ఇచ్చి అన్నదానం చేయడం జరిగింది ఈపండగ సందర్భంగా ముఖ్య అతిథులుగా పాల్గొన్న మాజీ వర్డ్ కమిటీ మెంబర్ మొహమ్మద్ సయ్యద్ పాషా , హనుమాన్ టెంపుల్ డైరెక్టర్ శ్రీనివాస్ యాదవ్ ,మైనార్టీ లీడర్ ఇబ్రహీం ,షాకీర్ ,రహీం , ఎండి ఖదీర్ ,వహీద్ ,గౌసేపాక్ దర్గా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# 7న చర్లపల్లి ఓపెన్ జైల్లో చింతచెట్ల చింతపండు వేలం పాట

కాప్రా,మేజర్ న్యూస్.. చర్లపల్లి ఖైదీల వ్యవసాయక్షేత్రంలో (ఒపెనైల్) నెల 07వ తేది గురువారం చింతచెట్ల చింతపండు బహిరంగవేలం పాట నిర్వహిస్తున్నమని ఒపెన్ జైలు సూపరింటెండెంట్ టి.కళసాగర్ తెలిపారు. గురువారం ఉదయం 10 గంటల నుంచి జైళ్ల శాఖ హైదరాబాద్ రేంజ్ డీఐజీ శ్రీనివాస్ అధ్వర్యంలో 45 చింత చెట్ల చింతపండు వేలం పాట నిర్వహిస్తమని తెలిపారు. వేలం పాటలో పాల్గొనే వారు ఆదార్కార్డుతో పాటు 15 వేల రూపాయలను ఉదయం 09 గంటల నుంచి 10 గంటల వరకు ధరావత్ చెల్లించిన వారికి అనుమతి ఇస్తామని అన్నారు. వేలం పాటలో గెలుపొందిన వారు ధరావత్ సోమ్ము పోను మిగిత సోమ్ము చెల్లించాలని తెలిపారు. మరిన్ని వివరాలకు 868679797, 9949 861984, 9966211175 నెంబర్లలో లేద నేరుగా జైల్లో సంప్రాదించవచ్చని తెలిపారు.

# దేశాభివృద్ధికి చిన్నారులే ప్రగతి రథచక్రాలు

**- క్రమశిక్షణ, పట్టుదలతో ఉత్తమ ఫలితాలు - బచ్‌పన్ స్నాతకోత్సవ వేడుకలో రీజినల్ డైరెక్టర్ రూపారెడ్డి**





వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః వనస్థలిపురం హిల్‌కాలనీలోని బచ్‌పన్ స్కూల్‌లో బచ్‌పన్ స్నాతకోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ బచ్‌పన్ అకాడమిక్ హైట్స్ పబ్లిక్ స్కూల్స్ రీజినల్ డైరెక్టర్స్ కె. శ్రీకాంత్‌రెడ్డి, కె. రూపారెడ్డి, వనస్థలిపురం బచ్‌పన్ అకాడమిక్స్ హైట్స్ పబ్లిక్ స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీమతి కల్పవల్లి విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ముఖ్య అతిథులు శ్రీమతి రూపారెడ్డి మాట్లాడుతూ దేశాభివృద్ధికి ఈ చిన్నారులే ప్రగతి రథచక్రాలని, బాలలే రేపటి ఉజ్వల భవిష్యత్తుకు మార్గదర్శకులని, వీరి చేతుల్లోనే దేశ పురోభివృద్ధి ఉందన్నారు. ప్రతి విద్యార్థి చక్కగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదిగి తల్లిదండ్రులు, గురువులకు తద్వారా దేశానికి పేరు ప్రతిష్టలు తీసుకురావాలి తెలిపారు. క్రమశిక్షణ, పట్టుదలతో ఉత్తమ ఫలితాలు సాధించవచ్చన్నారు. ఈ వేడుకలలో బచ్‌పన్ అకాడమిక్ హైట్స్ పబ్లిక్ స్కూల్ అడ్మిన్ బృందం, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొని బచ్‌పన్ స్నాతకోత్సవ వేడుకలను విజయవంతం చేశారు.

# పార్లమెంట్ ఎన్నికల్లో వైశ్యులకు తగిన ప్రాధాన్యం ఇవ్వాలి

**వైశ్య వికాస వేదిక ఫౌండర్ చైర్మన్ కాంచన సత్యనారాయణ గుప్తా**



ఎల్ బి నగర్, మేజర్ న్యూస్ :రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో అన్ని పార్టీలు కనీసము రెండు టికెట్లు కేటాయించాలని వైశ్య వికాస వేదిక ఫౌండర్ చైర్మన్ కాచం సత్యనారాయణ గుప్తా డిమాండ్ చేశారు. సోమవారము వైశ్య వికాస వేదిక ఆధ్వర్యంలో చంపాపేట్ లోని లక్ష్మీ కన్వెన్షన్ హాల్లో పార్లమెంట్ ఎన్నికలు వైశ్యుల పాత్ర పై చర్చ గోష్టి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కాచం మాట్లాడుతూ గత 20 సంవత్సరాలు నుండి పార్లమెంటులో వైశ్యులకు ప్రాధాన్యత లేకపోవడం బాధాకరమన్నారు. రాజకీయపరంగా వైశ్యుల మనుగడ ప్రశ్నార్థకంగా మారిందన్నారు. ఉద్యమకారునికి మల్కాజ్గిరి బిఆర్ఎస్ పార్టీ పార్లమెంట్ టికెట్ కేటాయిస్తే వైశ్యులందరూ తప్పకుండా బి అర్ ఎస్ పార్టీ వెంట నడిచి అభ్యర్థిని గెలిపించేందుకు శాయశక్తుల కృషి చేస్తామనీ ఏకగ్రీవ తీర్మానం చేశారు. 2014 ,18, 23లో కాంగ్రెస్ పార్టీ ఒక ఎమ్మెల్యే గాని ఒక ఎంపీ గాని కేటాయించలేదని ఈ పార్లమెంట్ ఎన్నికలోనైన కనీసం ఒక సీటైన కేటాయించాలి అని అన్నారు. కేంద్రంలోని బిజెపి పార్టీ కూడా ఎన్నికల్లో కనీసం రెండు సీట్లు కేటాయించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వైశ్య వికాస వేదిక సభ్యులు నంగునూరు రమేష్, రామ్ నరేష్, కాచం సాయి,కాచం స్మ్మ ,కోడుమూరి దయాకర్,బిల్దే శ్రీధర్, బచ్చు శ్రీనివాస్ గార్లపాటి జితేందర్, , శేఖర్, ప్రభు గుప్త ,ఉప్పల శ్రవణ్, పూర రమేష్, రావికంటి శ్రీనివాస్, అంజయ్య, వివిధ పార్టీకి చెందిన నాయకులు పాల్గొన్నారు.

# పంచాయతీరాజ్ కమిషనర్ అనిత రామచంద్రన్ కలిసిన ఏఐటియుసి నేతలు



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్.: రాష్ట్రంలోని గ్రామపంచాయితీల్లో పనిచేస్తున్న సిబ్బందికి గత 4 నుండి 6 నెలల పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని కోరుతూ పంచాయతీరాజ్ కమిషనర్ అనిత రామచంద్రన్ కు ఏ టి సి నేతలు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కార్మికులు తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. రాష్ట్రంలో 2023 జులె, ఆగస్టు నెలలో కార్మికుల వేతనాలు ఇతర సమస్యల పరిష్కారం కోసం 34 రోజుల పాటు నిరవధిక సమ్మె చేయటం జరిగింది. అప్పటి రాష్ట్ర ప్రభుత్వం కార్మిక సంఘాలన్నింటిని చర్చలకు పిలిచి సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇవ్వటంతో నాడు సమ్మె విరమించామన్నారు. ఈ సందర్భంగా కార్మికులందరికి జీవిత బీమా సౌకర్యం 5 లక్షల రూపాయలు కల్పిస్తామని మెమో నెం.4978/సిపిఆర్ఈ ఆర్ఇ/డి2/2019'1, తేది:14.08.2023 నాడు మెమో అన్ని జిల్లాల డిపిఓ గారలకు పంపించటం జరిగింది. కానీ నేటికి అనేక జిల్లాల్లో జీవిత బీమా సౌకర్యం కల్పించకపోవటంతో జిల్లాల్లోని అనేక ప్రాంతాల్లో ట్రాక్టర్ మరియు ఇతర ప్రమాదాల్లో కార్మికులు మరణించటం జరిగిందిని తెలిపారు. కానీ వారికి ప్రభుత్వం నుండి ఎటువంటి బీమా సౌకర్యం అందలేదు. అదే విధంగా కార్మికులందరికి 1వ పే కమీషన్ నిర్ణయించిన మినిమమ్ బేసిక్ ప్రకారం రూ.19వేలు వేతనంగా చెల్లించాలని ఆ లోపు జి.ఓ.నెం.60 ప్రకారం స్వీపర్లకు రూ.15600, పంప్ ఆపరేటర్లు, ఎలక్ట్రీషియన్లు, డ్రైవర్లు, కారోబార్, బిల్‌కలెక్టర్లకు రూ.19,500లు ఇవ్వాలని, జి.ఓ.నెం.51 సవరించి మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేసి పాత కెటగిరీలన్నింటిని యధావిధిగా అమలు చేయాలని, ప్రమాదంలో మరణించి కార్మికుల కుటుంబ సభ్యుల్లో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని, సహజ మరణానికి కూడా 5 లక్షల ఇన్సూరెన్స్ పథకాన్ని అమలు చేయాలని, కార్మికులందరికి ఇయస్ఐ, పిఎఫ్, వారాంతపు, పండుగ, జాతీయ, ఆర్జిత సెలవులు మంజూరు చేయాలని, 2011 జనాభా లెక్కల ప్రకారం కాకుండా గ్రామ పంచాయితీ అవసర ప్రాతిపదికన కార్మికులను నియమించుకోవాలని, ట్రాక్టర్ డ్రైవర్లందరికి పంచాయితీల ద్వారానే డ్రైవింగ్ లైసెన్సులు ఇప్పించాలని, సంవత్సరానికి 3 జతల యూనిఫాం, సరిపడ చెప్పులు, సబ్బులు, నూనెలు ఇవ్వాలని, కారోబార్, బిల్‌కలెక్టర్లను సహాయ కార్యదర్శులుగా నియమించాలని తమరి ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి రాష్ట్ర అధ్యక్షులు, యూనియన్ గౌరవాధ్యక్షులు యం.డి.యూసుఫ్, కె.జయచంద్ర, వర్కింగ్ ప్రెసిడెంట్, టి.నర్సింహ్మారెడ్డి అధ్యక్షులు, బి.వెంకటరాజం, ప్రధాన కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

# సంవత్సరాలు గడిచిన పేదలకు ఇల్లు లేకపోవడం దౌర్భాగ్యం

**-అర్హులైన ప్రతి నిరుపేదకు ఇల్లు కేటాయించాలి**

**- వర్కర్స్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు - రాయబండి పాండురంగ చారి**




కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ : పొట్ట చేత పట్టుకొని కూటికోసం హైదరాబాద్ నగరానికి వచ్చి సంవత్సరాలు గడుస్తున్నా ఇల్లు లేక ఇంటికిరాయిలు కట్టలేక నానా ఇబ్బందులు పడుతు దుర్భర జీవితాలను గడుపుతున్నారని, ఇంతకన్నా దౌర్భాగ్యం మరొకటి లేదని వర్కర్స్ పార్టీ ఆఫ్ ఇండియా రాష్ట్ర అధ్యక్షులు రాయబండి ఆవేదన వ్యక్తం చేశారు.

సోమవారం కొత్తపేట తెలంగాణ అమరవీరుడుసిరివురం యాదయ్య చౌరస్తా వర్కర్స్ పార్టీ రాష్ట్ర కార్యాలయంలో ఎన్ కుమార్ అధ్యక్షతన ఏర్పాటు చేశారు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాయబండి మాట్లాడుతూ గత పాలకులు అరులైన వారందరికీ డబుల్ బెడ్ రూములు ప్రతి కుటుంబానికి ఇస్తామని చెప్పి మభ్యపెట్టిందని, ఇప్పుడున్న ప్రభుత్వం గత పాలకుల వలె మోసం చేయకుండా అర్హులైన వారందరికీ ఇంటి స్థలం ఇచ్చి నిర్మించి ఇవ్వాలని,ఈ నిరుపేదల వర్కర్స్ పార్టీ రాష్ట్ర నాయకత్వం ప్రజల పక్షాన గలమై ముఖ్యమంత్రిని కలిసి వివరిస్తామన్నారు. ప్రభుత్వం సానుకూలంగా స్పందించని ఎడల భవిష్యత్ కార్యాచరణ పేదల పక్షాన రూపొందిస్తామని రాయబండి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వర్కర్స్ పార్టీ రంగారెడ్డి జిల్లా కన్వీనర్ పూజారి శ్రీను ప్రసంగిస్తూ మనమందరం ఐక్యంగా మన హక్కుల కోసం ఉద్యమించాలని కోరారు. ఈ సమావేశంలో రాజేశ్వరరావు, మధు ,దీపక్ రాజ్ ,అలీషా ,హైమావతి ,దీపక్ సంతు ,ఎల్లయ్య ,శివ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వపరంగా నారాయణ కుటుంబాన్ని ఆదుకుంటాం

**కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్**



కూకట్ పల్లి మేజర్ న్యూస్ :ప్రమాదవశాత్తు మృతి చెందిన సెంట్రింగ్ కార్మికుడు నారాయణ కుటుంబాన్ని ప్రభుత్వ పరంగా ఆదుకుంటామని కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ హామీ ఇచ్చారు. మూసాపేట వాస్తవ్యుడైన సెంట్రింగ్ కార్మికుడు జి నారాయణకు కరెంట్ షాక్ తగలడంతో గత నెల ప్రమాదవశాత్తు మృతి చెందాడు. వారి కుటుంబ సభ్యులు కూకట్ పల్లి ఇంచార్జ్ బండి రమేష్ ని కలవగా బిల్డర్ తో మాట్లాడి 15 లక్షల రూపాయలను నారాయణ కుటుంబ సభ్యులకు ఇప్పించారు. దీంతో నారాయణ కుటుంబ సభ్యులు డబ్బులు ఇప్పించినందుకు కృతజ్ఞతగా సోమవారం కుటుంబ సభ్యులు బండి రమేష్ ను కలిశారు.తమ కుటుంబాన్ని సకాలంలో ఆదుకున్నందుకు బండి రమేష్ తో పాటు కూకట్ పల్లి మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొప్పిశెట్టి దినేష్ కుమార్, సయ్యద్ బాబులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ప్రభుత్వపరంగా నారాయణ కుటుంబాన్ని ఆదుకుంటామని ఇందిరమ్మ పథకం ద్వారా ఇల్లు ఇప్పించేందుకు కాంగ్రెస్ పార్టీ తరఫున కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తూము సంతోష్ కుమార్, విట్టల్ రెడ్డి, ఏ బ్లాక్ అధ్యక్షురాలు ర్ష్మె, నాగమల్లి, మూసాపేట్ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## ఈటలకు కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి శుభాకాంక్షలు



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః మల్కాజ్‌గిరి పార్లమెంట్ బిజెపి అభ్యర్థిగా నియమితులైన జాతీయ కార్యవర్గ సభ్యులు, మాజీ మంత్రి ఈటల రాజేందర్‌ను సోమవారం బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. డివిజన్‌కు బిజెపి నాయకులు, కార్యకర్తలతో కలిసి వెళ్లిన కార్పొరేటర్ ఈటలకు పుష్పగుచ్చాలు అందజేసి శాలువాతో సత్కరించారు. నిరంతరం ప్రజా సంక్షేమం కోసం పరితపించే ప్రజా నాయకుడు ఈటల అని, అలాంటి వారిని పార్టీ గుర్తించి అవకాశాలు కల్పించడం సంతోషదాయకమని ఈ సందర్భంగా కార్పొరేటర్ లచ్చిరెడ్డి అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ అధ్యక్షులు కొంతం న వకిషోర్‌రెడ్డి, వర్కింగ్ ప్రసిడెంట్ విషునవర్ధన్‌రావు, ఉపాధ్యయుల మోర్చా కన్వీనర్ భూపాల్‌రెడ్డి, చేనేత మోర్చా కన్వీనర్ బొమ్మ రఘురామ్‌నేత, రంగారెడ్డి అర్బన్ జిల్లా కార్యవర్గ సభ్యులు నరసింహారెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి శరత్‌కుమార్, డివిజన్ పార్టీ ఉపాధ్యక్షులు మెట్టుపల్లి సంతోష్‌రెడ్డి, కల్లు విష్ణువర్ధన్‌రెడ్డి, నాయకులు చందు, రవిశంకర్, శంకరయ్యగౌడ్, శ్రీధర్‌రావు, జైపాల్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, ముత్యాలు, పాండురంగారెడ్డి, చిత్రంజన్, సత్యనారాయణ, వెంకట్‌రావు, శివకుమార్, భరత్‌లాల్, రాజేందర్‌రెడ్డి, మహిపాల్‌రెడ్డి, రాజేంద్రప్రసాద్, నరసింహారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, కాంతారావు, రాజేందర్, రమేష్, సుధీర్, విజయ్, భరత్‌కుమార్, సురేష్‌కుమార్, ప్రేమ్‌కుమార్, బాను, సంజీవ తదితరులుపాల్గొన్నారు.

# అంబరాన్ని తాకిన న్యూ జెన్ స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ స్కూల్ సంబరాలు







సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ఃగుడిమల్కాపూర్ శివ్‌బాగ్ చౌరస్తాలోగల ప్రముఖ విద్యా సంస్థ అయిన న్యూజెన్ స్కూల్ ఆఫ్ ఏక్సలెన్స్ స్కూల్ వార్షికోత్సవ సంబరాలు నాంపల్లి పబ్లిక్ గార్డెన్‌లోని లలితా కళాతోరణం ప్రాంగణలో అంబరాన్ని తాకాయి. ఈ వార్షికోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా విచ్చేసిన లోక్ సత్తా పార్టీ వ్యవస్థాపకులు డా.జయప్రకాష్ నారాయణ్,విరంచి ఆసుపత్రి చైర్‌పర్సన్ మాధవి లత కొంపెల్లి,నాంపల్లి జోన్ డిప్యూటీ ఈ.ఓ. బి. వేంకటేశ్వర్లు, ఆసిఫ్‌నగర్ ఎం.ఈ.ఓ. ఆజేందర్‌రెడ్డి, గుడిమల్కాపూర్ డివిజన్ సీనియర్ బి.జె.పి. నేత దేవర వంశీ తదితరులు విచ్చేసి ప్రసంగించి, విద్యార్థులు ప్రదర్శించిన విన్యాసాలు అందరిని ఎంతో ఆశ్చర్యానికి గురిచేసింది. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ కాపురి రవికుమార్ ఆధ్యక్షతన జరిగిన వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొని ముఖ్య అతిథులను ఆయన ప్రత్యేకంగా శాలువాకప్పి వారిని ఘనంగా సత్కరించి, మెమోంటోను అందజేసి అభినందనలు తెలియజేశారు. అనంతరం కాపురి రవికుమార్ మాట్లాడుతూ తమ పాఠశాలకు చెందిన విద్యార్థిని,విద్యార్థులకు వివిధ అంశాలకు సంబంధించిన ప్రదర్శనలు అందరిని ఎంతో ఆకట్టుకోవడమేగాక, ఆశ్చర్యానికి గురిఅయ్యారని ఆయన చెప్పారు. తమ పాఠశాల సిబ్బంది కేవలం విద్యార్థులకు విద్యతోపాటే,ఇతర అంశాలపైకూడ ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించి, విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించేవిధంగా విద్యార్థిని,విద్యార్థులను తయారు చేస్తున్నామని ఆయన గుర్తు చేశారు. ఆత్మ రక్షణ,గుండె ధైర్యం,మానసిక ప్రశాంతత,భారతీయ సంస్కృతి,సాంప్రదాయం, దేశ భక్తి,రాష్ట్రాభిమానం,రాష్ట్ర పండుగలు,జాతీయ పండుగలు,కుల,మతాలకు అతీతంగా విభిన్నమైన సాంస్కృతిక కార్యక్రమాలను తమ విద్యార్థుల ప్రదర్శనలు నభూతో నభవిష్యత్తుగా అందరిని ఆకట్టుకుందన్నారు. ఈ పాఠశాల వార్షికోత్సవ వేడుకలు ఎంతో దిగ్విజయం అయినందుకుగాను ప్రత్యేకంగా విద్యార్థుల తల్లిదండ్రులకు, ముఖ్య అతిథులకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు పాఠశాల చైర్మన్ కాపురి రవికుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెండ్ కాపురి శ్వేతతోపాటు పాఠశాల సిబ్బంది,విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## రెడ్ క్రాస్ హైదరాబాద్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో పిల్లలకు పోలియో చుక్కలు వేసిన డి.ఎం.హెచ్.ఓ. డా. జె. వెంకటి



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ఃఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ హైదరాబాద్ జిల్లా శాఖ అధ్యక్షులు,హైదరాబాద్ జిల్లా కలెక్టరు అనుదుప్ దురిశెట్టి ఆదేశాలమేరకు రెడ్ క్రాస్ హైదరాబాద్ జిల్లా శాఖ చైర్మన్ మామిడి భీమ్‌రెడ్డి ఆధ్వర్యంలో రాత్రి సికింద్రాబాద్,నాంపల్లి రైల్వే స్టేషన్‌లో, ఎం.జి.బి.ఎస్. బస్ స్టాపుల్లో చిన్నారులకు రెండు చుక్కలు అనే నినాదంతో హైదరాబాద్ జిల్లా మెడికల్ అండ్ హెల్త్ ఆఫీసర్ డా. జె. వెంకటి,డిప్యూటీ మెడికల్ హెల్త్ ఆఫీసర్‌లతో చైర్మన్ భీమ్‌రెడ్డి,రెడ్ క్రాస్ హైదరాబాద్ జిల్లా శాఖ బ్లడ్ సెంటర్ కన్వీనర్ డా. బి. విజయ్‌భాస్కర్‌గౌడ్,హైదరాబాద్ జిల్లా,రెడ్ క్రాస్ టీమ్ కల్సి ప్రయాణికుల పిల్లలకు పోలియో చుక్కలను వేసి వారి తల్లిదండ్రులకు తగిన అవగాహన కల్పించారు. ఐదు సంవత్సరాలోబడిన పిల్లలకు ఖచ్చితంగా రెండు పోలియో చుక్కలు తప్పకుండా వేయించుకోవాలన్నారు. చిన్నారుల భవిష్యత్తుకు ఈ పోలియో చుక్కలు అవసరమని,భవిష్యత్తులో వారికి పోలియో వ్యాధి సోకకుండా పూర్తిగా నివారించడానికి ఈ చుక్కలు ఎంతో అవసరమని డి.ఎం.హెచ్.ఓ. డా. జె. వెంకటి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా శాఖ మేనేజింగ్ కమిటీ సభ్యులు వీరమణి, వినయ్‌కిశోర్,రెడ్‌క్రాస్ వాలంటీర్లు, లక్ష్మి పార్వతి, శిల్పారెడ్డి, హరిప్రియ,ధర్మ తేజ,రాకేష్ తదితరులు పాల్గొన్నారు.



బి.జె.పి. జహీరాబాద్ లోక్‌సభ నియోజకవర్గం అభ్యర్థిగా బి.బి. పాటిల్‌కి పార్టీ ఆధీష్టానం టిక్కెట్టును కేటాయించిన నేపథ్యంలో లవ్ ఫర్ కౌ ఫౌండేషన్ చైర్మన్ జస్‌మత్ పటేల్,అగర్వాల్ సమాజ్ తరపున సుభాష్ అగర్వాల్, బి. లక్ష్మణ్‌లుకల్సి గోమాత మెమోంటోను అందజేసి,శుభకాంక్షలు తెలియజేశారు.

## జీహెచ్ఎంసి స్టాడింగ్ కమిటీ సభ్యురాలిగా ఎన్నికైన సందర్భంగా ఎమ్మెల్యే పద్మారావును కలిసిన కార్పొరేటర్ కంది శైలజ



సీతాఫలమండి, మేజర్ న్యూస్: ప్రజా సమస్యల పట్ల అంకిత భావంతో పనిచేస్తూ బీఆర్ఎస్ నాయకత్వం విధానాల పట్ల నిబద్ధతతో వ్యవహరించే నేతలకు తాము తగిన సమయంలో తగిన గుర్తింపును కల్పిస్తామని సికింద్రాబాద్ ఎమ్మెల్యే తీగుల్ల పద్మారావు గౌడ్ అన్నారు. బౌద్ధనగర్ కార్పొరేటర్ కంది శైలజ జీహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యురాలిగా ఎన్నికైన సందర్భంగా సోమవారం ఆమె సీతాఫలమండి కార్యాలయంలో పద్మారావు గౌడ్ ను కలిసి ధన్యవాదాలు తెలిపారు. ఆమెకు పద్మారావు గౌడ్ ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపి అభినందించారు. పార్టీ నేతలు నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## బి.జె.పి. జహీరాబాద్ లోక్‌సభ అభ్యర్థి బి.బి. పాటిల్‌ను సత్కరించిన తెలంగాణ బజరంగ్ సేనా ప్రతినిధులు



అబిడ్స్ జోన్,మేజర్‌న్యూస్ః బి.జె.పి. జహీరాబాద్ లోక్‌సభ అభ్యర్థిగా బి.బి.పాటిల్‌ను నియమించడంపట్ల తెలంగాణ బజరంగ్ సేనా రాష్ట్ర అధ్యక్షులు ఎన్.ఆర్.లక్ష్మణ్‌రావు ఆధ్వర్యంలో ప్రత్యేకంగా బి.బి.పాటిల్‌నుకల్సి శాలువాకప్పి ఘనంగా సత్కరించి, అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సేనా ప్రతినిధులు సూర్య శుక్లా,మనోజ్, వెంకటేష్ కులకర్ణి,ఆనంద్ మిశ్రా,రామేశ్వర్ మిశ్రా తదితరులు పాల్గొన్నారు.

# లబ్ధిదారులకు (ఎల్ఓసీ) పత్రాలను అందించిన ఎమ్మెల్యే పద్మారావు



సీతాఫలమండి, మేజర్ న్యూస్: నిరుపేదలకు మంచి వైద్యాన్ని అందించేందుకు తన వంతు కృషి లో భాగంగా సికింద్రాబాద్ ఎమ్మెల్యే తీగుల్ల పద్మారావు గౌడ్ సోమవారం మేడిబావి ప్రాంతానికి చెందిన హరిమిందర్‌కౌర్ గత కొంత కాలంగా అనారోగ్యం తో బాధపడుతుంది. శిరీషకు సీఎంఆర్ఎఫ్ ద్వారా మంజూరైన నిధుల పత్రం (ఎల్ఓసీ) అక్షరాల 1 లక్ష 50 వేల రూపాయలను లబ్దిదారురాలికి ఎమ్మెల్యే పద్మారావు అందించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ కార్పొరేటర్ కంది శైలజ మరియు బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## డా.బండారు సుజాతాశేఖర్‌కు 'హైబిజ్‌టీవీ' పురస్కారం



ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్‌న్యూస్ : డాక్టర్ బండారు సుజాతాశేఖర్ (1963, చంపాపేట)స్వస్థలం దేవరకొండ(నల్గొండ జిల్లా). 12పుస్తకాలు రచించారు.కథలు రాసారు. నవల రచించారు.ఓపెన్‌స్కూల్ పాఠ్యాంశాలు రచించారు.ఆకాశవాణి,టీవీ చానల్స్‌లో ప్రసంగాలు,ఇంటర్వ్యూలు ఇచ్చారు.బతుకమ్మ పాటలను ఆమెసేకరించారు. డాక్యు మెంటరీలకు, ఫిల్ములకు ఆమె పాటలను అందించారు. ఉమెన్ అచీవర్ అవార్డు 2023 తెలంగాణ ప్రభుత్వం నుండి అందు కున్నారు.ఇంటర్నేషినల్ హెల్త్‌కేర్ అవార్డ్సు,బెస్ట్ టీచర్ అవార్డు,వాసవి క్లబ్ అవార్డ్సు,తెలంగాణ జాగృతి అవార్డు,బాల సాహిత్యం పురస్కారాలను అందుకున్నారు.పలు సాహితీసంస్థల పురస్కారాలను ఆమె అందుకున్నారు.తాజాగా హైబిజ్‌టీవీ ఉమెన్స్ లీడర్‌షిప్ అవార్డు2024-అవార్డును తాజాగా ఈనెల 7న హెఐసీసీ నోవోటెల్,హైటెక్స్‌లో అందుకోనున్నారు.అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకుని ఈ పురస్కారాన్ని అందుకోనున్నారు.తనకు ఈ పురస్కారం రావడం పట్ల డా.బండారుసుజాతాశేఖర్ ఓ ప్రకటనలో హర్షం వ్యక్తం చేసారు.

## గీతం అధ్యాపకులకు ప్రతిష్ఠాత్మక పరిశోధనా ప్రాజెక్టులు

హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలోని అధ్యాపకులకు న్యూఢిల్లీ లోని శాస్త్ర, సాంకేతిక పరిశోధనా బోర్డు (సెర్చ్) నుంచి రెండు ప్రతిష్టాత్మక పరిశోధనా ప్రాజెక్టులు మంజూరయినట్టు ఉపకులపతి ప్రొఫెసర్ దయానంద సిద్ధవట్టం సోమవారం విడుదల చేసిన ప్రకటనలో వెల్లడించారు. నెగటివ్ బ్రెస్ట్ క్యాన్సర్ స్టెమ్ సెల్ లను లక్ష్యంగా చేసుకుని అధ్యయనం చేసే ప్రాజెక్టుకు రూ. 65.06 లక్షలను మంజూరు చేసినట్టు తెలిపారు. స్కూల్ ఆఫ్ సైన్స్ లోని బయో కెమిస్ట్రీ విభాగం ప్రొఫెసర్ రామారావు మల్లా ప్రధాన పరిశోధకుడిగా (పీఐ), అదే విభాగానికి చెందిన అసోసియేట్ ప్రొఫెసర్ పి. కిరణ్మయి సహ పరిశోధకురాలిగా (కో-పీఐ)గా వ్యవహరిస్తారన్నారు. అయస్కాంత, అయిస్కాంతం కాని పదార్థాల కోసం విద్యుదయస్కాంత విధ్వంసం చేయని విధానాన్ని అభివృఎ ద్ధి చేయడం కోసం రూ. 32.40 లక్షల నిధులను స్కూల్ ఆఫ్ సైన్స్ లోని భౌతికశాస్త్ర విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ చంద్రశేఖర్ అంగాని ప్రధాన పరిశోధకుడిగా, డాక్టర్ రవికుమార్ గురజాడ సహ పరిశోధకుడిగా ప్రాజెక్టును మంజూరు చేసినట్టు ఆయన వివరించారు. వీటికి అదనంగా, జీవప్రేరణతో, దూరం నుంచి నీటి లోపల నడప గల వాహనం రూపకల్పన, అభివృఎద్ధి కోసం ఐఐటీ , హైదరాబాద్ రూ. 10 లక్షల నిధులను కేటాయించినట్టు తెలిపారు. జార్ఖండ్ (జంషెడ్ పూర్ )లోని జాతీయ సాంకేతిక విద్యా సంస్థ (ఎన్ఐటీ) చేపడుతున్న ఈ ప్రాజెక్టులో, స్కూల్ ఆఫ్ టెక్నాలజీలోని మెకానికల్ ఇంజనీరింగ్ విభాగానికి చెందిన డాక్టర్ ప్రవుల్ల కుమార్ స్వైన్ సహ పరిశోధకుడిగా వ్యవహరిస్తారన్నారు.స్వీయ పరిశోధన,ప్రతిభ లతో తాము చేపడుతున్న అధ్యయనానికి పరిశోధనా గ్రాంటులను జాతీయ సంస్థల నుంచి పొందిన గీతం అధ్యాపకులను ప్రొఫెసర్ దయానంద సిద్ధపెట్టం అభినందించారు.

# పాదయాత్రకు బ్రహ్మరథం పట్టిన కాంగ్రెస్ శ్రేణులు

**- భారత్ జోడో న్యాయ యాత్రకు మద్దతుగా పాదయాత్ర -రాముడితో రాజకీయాలు చేస్తున్న బిజెపికి ఓటమి ఖాయం. -ఇండియా కూటమికి 304 సీట్లు ఖాయం -తెలంగాణలోని 17 సీట్లలో కాంగ్రెస్ గెలుపు -ఆర్టీసీ క్రాస్ రోడ్ నుంచి బషీర్‌భాగ్ వరకు సాగిన పాదయాత్ర -సికింద్రాబాద్ పార్లమెంట్ ఆశావాది, కాంగ్రెస్ నాయకుడు వేణుగోపాలస్వామి**



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో దేశంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని కాంగ్రెస్ నాయకుడు, సికింద్రాబాద్ పార్లమెంట్ ఆశావాహ అభ్యర్థి వేణుగోపాల స్వామి ధీమా వ్యక్తం చేశారు. ఈ మేరకు సోమవారం వందలాదిమంది కాంగ్రెస్ కార్యకర్తలతో కలిసి సికింద్రాబాద్ పార్లమెంట్ పరిధిలో ఆర్టీసీ క్రాస్ రోడ్ నుండి నారాయణగూడ మీదుగా బషీర్ బాగ్ వరకు వేణుగోపాల్ స్వామి అధ్వర్యంలో భారత్ జోడో న్యాయ్ యాత్ర చేపట్టారు. ఈ కార్యక్రమంలో డప్పు చప్పుళ్లు, కార్యకర్తల నినాదాలతో రోడ్లన్నీ మారుమోగాయి. యువ నాయకుడు రాహుల్ గాంధీ దేశానికి ప్రధాని కావాలి అంటూ కార్యకర్తలు నినాదించారు. కాంగ్రెస్ జిందాబాద్.. సోనియమ్మ నాయకత్వం వర్ధిల్లాలి.. సీఎం రేవంత్ రెడ్డి జిందాబాద్ ... అనే నినాదాలు నింగిని తాకాయి. అడుగడుగునా మహిళలు అభిమానులు మంగళ హారతులతో నాయకుడు వేణుగోపాల స్వామికి ఆహ్వానం పలికారు. మహిళలు నూతన తిలకం దిద్దుతూ, పూలు జల్లుతూ... సికింద్రాబాద్ పార్లమెంటులో గెలిచేది వేణుగోపాల స్వామి అని ఆశీర్వదించారు. ఉత్సాహంగా పెద్ద ఎత్తున పాదయాత్రలో పాల్గొన్న కాంగ్రెస్ శ్రేణుల ను ఉద్దేశించి వేణుగోపాల స్వామి మాట్లాడుతూ....

శాంతి, ప్రేమ, సౌభ్రాతృత్వం, ప్రజలందరికీ న్యాయం అనే సందేశంతో పాటు పేదలు, అణగారిన, దోపిడీకి గురవుతున్న వారికి న్యాయం చేయడం కోసం రాహుల్ గాంధీ యాత్ర చేపట్టారు అని తెలిపారు. రాముడి పేరును అడ్డం పెట్టుకొని బీజేపీ లబ్ధి పొందాలని చూస్తుందని ఆరోపించారు. రాముడ్ని అందరం పూజిస్తాము, కానీ రాజకీయాల్లోకి లాగడనే ఆక్షేపనీయమని స్పష్టం చేశారు. కుల,మతాలకతీతంగా సమానత్వం, సౌభ్రాతృత్వంతో సికింద్రాబాద్ ప్రజలు కలసి మెలసి ఉంటారని గుర్తు చేశారు. అందరికీ సమాన హక్కులు, అవకాశాలు ఉండాలనేది కాంగ్రెస్ పార్టీ యొక్క విధానం, ఆశయమని పేర్కొన్నారు. ఒక మతానికో, ప్రాంతానికో ఆధిపత్యం ఇవ్వడం అసంభవమని హెచ్చరించారు. ఇది ప్రజాస్వామ్య దేశమని వెల్లడించారు. కేంద్ర ప్రభుత్వం, బీజేపీ తీరును రాబోయే పార్లమెంట్ ఎన్నికల వేదికగా ప్రజల్లో ఎండగడుతామని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఇండియా కూటమి 304సీట్లతో అధికారంలోకి వస్తుందని, రాహుల్ గాంధీ ప్రధాని కావడం ఖాయమని తెలిపారు. అధిష్టానం అవకాశమిస్తే సికింద్రాబాద్ పార్లమెంట్ స్థానం నుండి బరిలో ఉంటానని, పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ కు మెజార్టీ సీట్లు రావడం ఖాయమని ధీమా వ్యక్తంచేశారు..రాహుల్ గాంధీ ప్రారంభించిన భారత్ జోడో న్యాయ యాత్రకు సంఘీభావంగా ర్యాలీ నిర్వహిస్తున్నానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువకులు, చిన్నారులు, ఆత్మీయులు, సన్నిహితులు శ్రేయోభిలాషులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రామాయణం మన ధర్మం



ముషీరాబాద్ మేజర్ న్యూస్ :వాల్మీకి విరచిత ఇరవై నాలుగు వేల శ్లోకాలు వున్న రామాయణం పరమ ప్రామాణిక గ్రంథం అని ప్రముఖ ప్రవచన కర్త అన్నదానం చిదంబర శాస్త్రి అన్నారు మానవ ధర్మం ఎది అనుసరణీయం అనే విషయమే రామాయణ మహా కావ్యం మూల మని అయన వివ రించారు. శ్రీ త్యాగరాయ గానసభ లోని కళా దీక్షితులు కళా వేదిక పై గాన సభ సౌజన్యం తో కాసలనాడు కుటుంబం మహర్షి అన్నదానం చిదంబర శాస్త్రి కి సత్కార సభ నిర్వహించారు. ఈ సందర్భంగా చిదంబర శాస్త్రి రామాయణ మహా కావ్యం లోని ధర్మ సూక్ష్మాలు తెలుపుతూ హనుమంతుడు రాముని కన్నా రామ నామ జపం తోనే దైవత్వం పొందారని తెలిపారు.నేటికీ రామాయణ ప్రభావం సమాజం పై వుందనీ రాముని లక్షణం కృతజ్ఞత ధర్మ ప్రవర్తన అని తెలిపారు అధ్యక్షులు ఏం.శ్రీనివాస్ రావు స్వాగతం పలుకగా కార్యదర్శి తేజోమూర్తుల సుబ్రహ్మణ్య మణి నివేదిక సమర్పించారు. ఉపాధ్యక్షులు సూర్య కాంతం కోశాధికారి రమా కాంత్ కార్యక్రమం పర్యవేక్షణ చేశారు

## తెలుగు రాష్ట్రాల్లో మొదటి కార్ -టి సెల్ థెరపీ, విజయవంతంగా నిర్వహించిన అపోలో క్యాన్సర్ సెంటర్



హైదరాబాద్,మేజర్ న్యూస్: మల్టీపుల్ మైలో మా (బ్లడ్ క్యాన్సర్ కండిషన్)తో బాధ పడుతున్న రోగికి,అపోలో క్యాన్సర్ సెంటర్, హైదరాబాద్, చిమెరిక్ యాంటిజెన్ రిసెప్టర్ టి-సెల్ థెరపీని విజయ వంతంగా నిర్వహించి క్యాన్సర్ చికిత్సలో మరో మైలు రాయిని చేరుకుంది. భారతదేశంలోని రోగులకు అందుబాటు లో ఉన్న ఇమ్యునోథెరపీ లలో ఇది ప్రధానమైనది. కరీంనగర్ చెందిన 50 ఏళ్ల మహిళ ,మల్టివుల్ మైలోమా భాదప డుతూ అపోలో కాన్సర్ సెంటర్ వైద్యులను సంప్రదించింది ,ఈ సమస్య కు చికిత్స కేవలం టి-సెల్ థెరపీద్వారా నే అందిచగలుగుతామని నిర్ణయించుకున్న వైద్యులు ఆమెకు తగు వైద్య పరీక్షలు నిర్వహించి ఆమె ఆరోగ్య పరిస్థితిని నిర్ధారించుకుని ఈ ప్రొసీజర్ ను ప్రారంభిచారు. టీ- సెల్ థెరపీని 'లివింగ్ డ్రగ్స్' అని కూడా అంటారు .అఫెరిసిస్ ప్రక్రియ ద్వారా రోగి యొక్క టి- కణాలను (క్యాన్సర్ కణాలతో పోరాడే ఒక రకమైన తెల్ల రక్త కణాలు) వేరు చేస్తారు, వేరు చేసిన టి- కణాలను వైరల్ వెక్టార్ పద్ధతి ద్వారా సురక్షితంగా జన్యుపర మైన మార్పులు చేస్తారు. తద్వారా చిమెరిక్ యాంటిజెన్ రిసెప్టర్స్ గా తయారవుతాయి ,ఈ కార్స్ అబ్నార్మల్ గా ఉన్న క్యాన్సర్ కణాలను పై ప్రయోగిస్తారు.ఆ తర్వాత వాటిని కావలసిన మోతాదుకు పెంచి, నేరుగా రోగికి శరీరంలో ఎక్కిస్తారు అని అపోలో కాన్సర్ సెంటర్ హెమటాలజిస్ట్ అండ్ బిఎంటి స్పెషలిస్ట్ డాక్టర్ పద్మజ లోకిరెడ్డి తెలిపారు. క్యాన్సర్ రోగులకు కార్ టీ సెల్ థెరఫీ ఓ వరం అని, ప్రాణాపాయ స్థితిలో ఉన్న ఎంతో మంది రోగుల జీవితాలలో వెలుగులు నింపిందన్నారు. ప్రపంచ వ్యాప్తంగా25,000 మంది రోగులకు వైద్యులు ఈ ప్రక్రియ ద్వారా విజయవంతంగా చికిత్సను అందించారన్నారు. కార్ -టి సెల్ థెరపీ ద్వారా, బి-సెల్ లింఫోమాస్ , తీవ్రమైన లింఫోబ్లాస్టిక్ లుకేమియా ,మైలోమాస్ ల కు కూడా చికిత్సను అందించవచ్చన్నారు. అపోలో హాస్పిటల్స్ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ సంగీత రెడ్డి మాట్లాడుతూ ..కార్ - టి సెల్ థెరపీని విజయవంతంగా నిర్వహించిన అపోలో క్యాన్సర్ సెంటర్ వైద్యులను ఆమె అభినందించారు. ప్రపంచ స్థాయి టెక్నాలజీ ని అందుబాటులోకి తీసుకురావడంలో అపోలో హాస్పిటల్స్ఎల్లప్పుడూ ముందంజలో ఉంటుందని అన్నారు.

# మహిళలకు ఆదర్శం డాక్టర్ పూనమ్



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ' ద చేంజ్ ఫౌండేషన్ ' సంస్థ వారు వివిధ రంగాలలో ధైర్యసహసాలు చూపుతున్న పలువురు మహిళలకు అవార్డులు అందజేశారు. నారాయణగూడ కు చెందిన అహిల్య ఉమెన్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ పూనమ్ , సంస్థ అందజేసిన సోషల్ ఎంటర్ప్రీనర్ అవార్డును సోమవారం అందుకున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ పూనమ్ మాట్లా డుతూ... తన భర్త, పిల్లల సహకారంతో స్మాల్ బోటిక్ ను నడుపుతున్నానని అన్నారు. ఇందులో చిన్నారులు ,మహిళల కోసం ప్రత్యేకంగా తీర్చిదిద్దిన అనేక జువెలరీస్, సౌందర్య సాధనాలు, ప్రకృతి నుంచి తీసిన పెర్ఫ్యూమ్స్ వంటివి అందుబాటులో ఉంచుతానని అన్నారు. దీని ద్వారా పలువురు కి ఉపాధిని కూడా అందజేస్తున్నందుకు సంతోషంగా ఉందన్నారు. మహిళల కోసం ప్రత్యేకంగా ఆధ్యాత్మిక కార్యక్రమాలు కూడా నిర్వహిస్తూ చైతన్య పరుస్తూ ఉంటానని అన్నారు. తన అహల్య ఉమెన్ ఫౌండేషన్ ద్వారా పేద పిల్లలకు పుస్తకాలు, బట్టలు ,ఫీజులు కట్టడం వంటివి చేస్తుంటానని అన్నారు. పండగల సమయంలో అన్న ప్రసాదాల పంపిణీ, ప్రత్యేక పూజలు.. సమాజ శ్రేయస్సు కోసం నిర్వహిస్తుంటానని చెప్పారు. వీటన్నింటిలో తన కుటుంబ సహకారం తన మిత్రుల అండదండలు మాటల్లో చెప్పలేనివని వెల్లడించారు. ప్రస్తుత సమాజంలో మహిళలు తలుచుకుంటే సాధించలేనిది లేదని అనేకమంది నిరూపితం చేశారని అన్నారు. ప్రతి మహిళ స్వయంకృషితో ఎదిగేందుకు ఆలోచనలు చేయాలని అన్నారు. సమాజానికి మూలం స్త్రీ అని ఈ సందర్భంగా డాక్టర్ పూనం పేర్కొన్నారు.

## రోడ్డు నిర్మాణ పనులకు జిహెచ్ఎంసి నుంచి నిధులు

**కార్పొరేటర్ సుజాత నాయక్**



కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ :హస్తినాపురం డివిజన్ భాగ్యనగర్ కాలనీ ఫేస్ 2 లో రోడ్డు నిర్మాణ పనులకు జిహెచ్ఎంసి నిధులు కేటాయించనున్నట్లు హస్తినాపురం కార్పొరేటర్ బానోతు సుజాత నాయక్ తెలిపారు. సోమవారం కాలనీలో పర్యటించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.. కాలనీలో 300 మీటర్ల సిసి రోడ్ వేయాలని కాలనీవాసులు కోరడంతో స్పందించిన కార్పొరేటర్ సుజాత నాయక్ జిహెచ్ఎంసి నిధుల ద్వారా రోడ్డు నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు. కాలనీలో నెలకొన్న సమస్యలను తన దృష్టికి తెచ్చిన వెంటనే పరిష్కరించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు జంగారెడ్డి , రాజు, మహేష్ ,గోపాలరావు ,రఘుపతి రెడ్డి ,సృజన, నరేంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

# శిక్షణా కేంద్రం ప్రారంభం



ముషీరాబాద్ మేజర్ న్యూస్ :లయన్స్ క్లబ్ ఆఫ్ సికింద్రాబాద్ ప్యారడైస్ మరియు నివి ఫౌండేషన్ఆధ్వర్యంలో ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాన్ని సోమవారం వివి గిరి నగర్ బస్తీలో నూతన కమ్యూనిటీ హాల్ లో గాంధీనగర్ డివిజన్ కార్పొరేటర్ ఎ.పావని వినయ్ కుమార్ ప్రారంభించారు.కార్పొరేటర్ స్వయంగా అందచేసిన 10 కుట్టుమిషెన్ లతో శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ. మహిళా సాధికారత కల్పించే విధంగా,మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి ఇలాంటి శిక్షణ కేంద్రాలు ఎంతగానో దోహదపడతాయనే ఉద్దేశంతో డివిజన్ లోని మహిళల కొరకు తమ వంతు సహాయంగా కుట్టు మిషన్ల ను అందచేసామని,శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేసేందుకు ముందుకు వచ్చి సహకరించిన లయన్స్ క్లబ్ ఆఫ్ సికింద్రాబాద్ ప్యారడైస్ మరియు నివి ఫౌండేషన్ వారికి ధన్యవాదాలు తెలిచేశారు.ఈ శిక్షణ కేంద్రాన్ని మహిళ సద్వినియోగ పర్చుకోవాలని,మును ముందు యువతకు,మహిళలకు ఉపయోగ పడే అభివృద్ధి శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేసే దిశగా చర్యలు చేపడుతున్నామని కార్పొరేటర్ వివరించారు. ప్రారంభోత్సవంలో సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ వినయ్ కుమార్ , డివిజన్ అధ్యక్షులు రత్న సాయి చంద్ లయన్స్ క్లబ్ డిస్టిక్ గవర్నర్ హరీష్ రెడ్డి క్లబ్ ప్రెసిడెంట్ మధుప్రాజెక్ట్ చైర్మన్ శేరీపల్లి గణేష్ పద్మశాలి, ప్రాజెక్ట్ అడ్వైజర్ కమల్కర్ ముస్త్యల, ట్రెజరర్ .. ప్రకాష్, బిజెపి సీనియర్ నాయకులు శ్రీకాంత్, రాజు,పాల శ్రీను,నవీన్ కుమార్,సాయి కుమార్,ఆనంద్ రావు,తులసి,విజయ లక్ష్మి, సంధ్యా రాణి,పూర్ణపాల్గొన్నారు.

# ఆహ్లాదకరమైన విద్యాబోధనకు మౌలిక సౌకర్యాలు, వసతుల కల్పన





సనత్‌నగర్, మేజర్‌న్యూస్: ఆహ్లాదకరమైన వాతావరణంలో ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు విద్యాబోధన జరగాలనే ఆలోచనతోనే మౌలిక సౌకర్యాలు, వసతులు కల్పించడం జరుగుతుందని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. సోమవారం జిల్లా ఇంచార్జి మంత్రి పొన్నం ప్రభాకర్, స్థానిక తలసాని శ్రీనివాస్ యాదవ్‌తో కలిసి బల్కంపేట లో 16 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన నూతన అంగన్ వాడి భవనాన్ని, రోడ్డులోని ప్రభుత్వ ప్రైమరీ గర్ల్స్ స్కూల్‌లో మన బస్తీ మన బడి కార్యక్రమం క్రింద 52.25 లక్షల రూపాయల వ్యయంతో, హై స్కూల్‌లో 89.97 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో ప్రతి ఒక్కరికి విద్య ఎంతో అవసరమని అన్నారు. కార్పోరేట్ స్కూల్స్‌కు ధీటుగా గవర్నమెంట్ స్కూల్స్‌ను తీర్చిదిద్ది నాణ్యమైన విద్యను అందిస్తున్న విషయాన్ని గుర్తుచేశారు. విద్యతో పాటు క్రీడలు, సాంస్కృతిక రంగాలలో కూడా విద్యార్థులను ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ అనుదీప్, డిఇఓ రోహిణి, మాజీ కార్పొరేటర్ నామన శేషుకుమారి తదితరులు ఉన్నారు.

# సమాజ నిర్మాణంలో పునాదిగా నిలబడే విద్య వైద్యానికి అత్యంత ప్రాధాన్యం

## -రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్





సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ఃసమాజ నిర్మాణంలో పునాదిగా నిలబడే విద్య,వైద్యానికి రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని,మన ఊరు మన బడి–మన బస్తీ మన బడి కార్యక్రమంద్వారా కార్పొరేట్‌కు ధీటుగా ప్రభుత్వ పాఠశాలను తీర్చిదిద్దుతామని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి, జిల్లా ఇన్‌ఛార్జీ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. అందరూ బాగా చదవాలి,హైదరాబాద్ నగరం విద్యా,వైద్య ఆరోగ్యపరంగా రాష్ట్రంలో నెంబర్ వన్ స్థానంలో నిలపాలన్నారు. సోమవారం సనత్‌నగర్,ముషీరాబాద్ నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులకు రాష్ట్ర మంత్రి ప్రత్యేకంగా స్థానిక ఏమ్మెల్యేలు తలసాని శ్రీనివాస్ యాదవ్, ముఠా గోపాల్,జి.హెచ్.ఎం.సి. మేయర్ గద్వాల విజయలక్ష్మి, హైదరాబాద్ జిల్లా కలెక్టరు అనుదీప్ దురిశెట్టిలతోకల్సి రాష్ట్ర మంత్రి ప్రారంభోత్సవాలు చేశారు. సనత్‌నగర్ నియోజకవర్గంలోని బల్కంపేట్‌లో రూ 16లక్షల వ్యయంతో నిర్మించిన అంగన్‌వాడి కేంద్రాన్ని,మన ఊరు మన బడి మన బస్తీ మన బడి కార్యక్రమంకింద అమీర్‌పేట్‌లోని ప్రభుత్వ బాలికల పాఠశాలలో రూ.52.25 లక్షల వ్యయంతో నిర్మించిన కంపౌండ్ వాల్, ఏలక్ట్రిఫికేషన్,టాయిలెట్స్ మరమ్మతులు,ఫర్నిచర్‌లతోపాటు పలు బస్తీల్లోకూడ పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. అనంతరం ముషీరాబాద్ నియోజకవర్గంలో ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను ప్రారంభించి,ఆ భవనానికి దాట్ల విజయభాస్కర్ పేరు పెట్టడం జరిగిందన్నారు. ముషీరాబాద్‌లో రాష్ట్ర మంత్రి గృహ జ్యోతి పథకాన్ని ప్రారంభించి, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ జీరో బిల్లును మంత్రి మహిళలకు అందజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన 90 రోజుల్లోనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 10లక్షలవరకు ఆరోగ్య శ్రీ ,రూ.500లకే గ్యాస్,200 యూనిట్లవరకు ఉచిత విద్యుత్‌ను అందిస్తున్నామని ఆయన చెప్పారు. ప్రారంభంలో రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రత్యేకంగా బల్కంపేట్‌లోని శ్రీ ఏల్లమ్మ తల్లి అమ్మవారిని దర్శించుకుని,అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రికి ఆలయంలోకి పూర్ణకుంభంతో ఆలయ అర్చకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం అమ్మవారికి రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు ఎం. అనిల్‌కుమార్, మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్,ఏమ్మెల్యే ముఠా గోపాల్, జి.హెచ్.ఎం.సి. మేయర్ గద్వాల విజయలక్ష్మి,డిప్యూటీ మేయర్ శ్రీలత రెడ్డి, కార్పొరేటర్లు, డి.ఈ.ఓ. ఆర్. రోహిణి, డి.ఎం.అండ్ హెచ్.ఓ. డా. జె. వెంకటి తదితరులు పాల్గొన్నారు.

# లాస్యనందితకు ఘననివాళి

## - లాస్యనందిత దశదినకర్మ
## - హాజరైన పలువురు నేతలు, ప్రముఖులు
## - లాస్యనందితకు ఘననివాళి



సికింద్రాబాద్ మేజర్ న్యూస్; దివంగత ఎమ్మెల్యే లాస్యనందిత దశదినకర్మ కార్యక్రమం.. సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గంలోని గ్రూఎహలక్ష్మి కాలనీలోని ఆమె నివాసంలో జరిగింది. పలువురు నేతలు, ప్రముఖులు.. దివంగత ఎమ్మెల్యే లాస్యనందితకు ఘననివాళి అర్పించారు. పుష్పాంజలి సమర్పించి శ్రద్ధాంజలి ఘటించారు. చిన్నవయస్సులోనే తిరిగిరాని లోకాలకు వెళ్లిపోయిన ఎమ్మెల్యే లాస్యనందిత సేవలను గుర్తుచేసుకున్నారు. ఈ సందర్భంగా లాస్యనందిత కుటుంబసభ్యులను పరామర్శించి, ధైర్యం చెప్పారు.



ఈ దశదినకర్మకు కంటోన్మెంట్ బోర్డు మాజీ సభ్యులు జక్కుల మహేశ్వర్ రెడ్డి, అనితా ప్రభాకర్, నళిని కిరణ్, పాండు యాదవ్, లోకనాథం, బీఆర్ఎస్ నేత క్రిశాంక్ తో పాటు పలు వార్డుల బీఆర్ఎస్ అధ్యక్షులు, ఉద్యమకారులు, మహిళా నేతలు, యువ నాయకులు, స్థానిక ప్రజలు హాజరయ్యారు.

# మౌలిక సదుపాయాల కల్పనకు కృషి

## - చేవెళ్ల బీజేపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి





హైదరాబాద్, మేజర్‌న్యూస్ ః మౌలిక సదుపాయాల కల్పనకు క్రూఎషి చేస్తానని చేవెళ్ల భారతీయ జనతా పార్టీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి తెలిపారు. హోటల్ దసపల్లాలో శేరిలింగంపల్లి కమ్యూనిటీకి చెందిన రెసిడెన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ (ఆర్‌డబ్ల్యూఏ) సభ్యులతో సోమవారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో చేవెళ్ల బీజేపీ అభ్యర్థిగా కొండా విశ్వేశ్వర్ రెడ్డిని పరిచయం చేశారు. ఈ వేదిక స్థానిక సమస్యలను అర్థం చేసుకోవడం, పరిష్కరించడంపై ధ్రూఎష్టి పెట్టింది.

ఈ సందర్భంగా ఇంటరాక్టివ్ సెషన్ జరిగింది. ఈ సెషన్‌లో కొండా విశ్వేశ్వర్ రెడ్డి సంఘం కోసం తన విజన్‌ను ఆవిష్కరించారు. గేటెడ్ కమ్యూనిటీలకు దగ్గరగా కమ్యూనిటీ పాఠశాలలు, క్లీనర్ లేక్స్, మెరుగైన వాకింగ్ ట్రాక్‌లు, మెరుగైన విద్యుత్, నీటి వనరుల నిర్వహణపై మాట్లాడారు. ఈ చర్చలో బీజేపీ ప్రధాన సూత్రాలను వివరించారు. వ్యక్తిగతంగా సభ్యులతో సంబంధం లేకుండా పార్టీని ఎలా నడిపిస్తాయో కూడా తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆర్థిక విధానాలు, పురపాలక పాలనపై వాటి ప్రభావంపై చర్చ జరిగింది.

ఈ సందర్భంగా కొండా విశ్వేశ్వర రెడ్డి మాట్లాడుతూ పట్టణ వాసుల అవసరాలను తీర్చడంలో తనకున్న నిబద్ధతను తెలియజేశారు. మెరుగైన పట్టణ భవిష్యత్తే తన లక్ష్యమన్నారు. అందుకోసం మేనిఫెస్టోను వచ్చే వారంలోవు విడుదల చేస్తానన్నారు. విద్యుత్ మీటరింగ్, నిర్వహణ వ్యూహాలు, ఖర్చులు ఎలా తగ్గించాలో వివరించారు. నీటి నిర్వహణ విధానాలపై తాను విస్తూఎతమైన పరిశోధనలు చేశానని, ఆచరణాత్మక పరిష్కారాలను అమలు చేయడానికి జలవనరుల శాఖతో కలిసి పనిచేయడానికి సిద్ధంగా ఉన్నానని చెప్పారు.

సూర్య
www.suryaa.com
సబ్-ఎడిటర్స్ కావలెను
'సూర్య' దినపత్రిక హెడ్ ఆఫీస్‌లో పని చేయుటకు
సబ్-ఎడిటర్స్ మరియు పేజ్ డిజైనర్స్ కావలెను
సంప్రదించవలసిన ఫోన్ నెం.
9494662279
మేనేజర్ - హెచ్ఆర్
సూర్య కార్యాలయం
Surya Soudha, Plot No.185, Siddi Vinayaka Nagar,
Opp: Hi-Tech City, Near YSR Statue, 100 Ft. Road,
Madhapur, Hyderabad - 500 072

